Estd 1926

THE LARGEST CIRCULATED TELUGU DAILY FROM THE CAPITAL

Regd. No. H 92

సంవత్సరిక చందా రేట్లు

సంవత్సరానికి	రు.	27-00
ఎన్తర్ద సంవత్సరానికి	"	14-00
8 నెలలకు	"	7-00
విడిగా	7	పైసలు
ఆదివారం సంచిక	10	"

మూడు నెలలకు తక్కువ చందా తీసుకోబడదు.

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ.

100024

సంపుటి 18 సంచిక 31 | హైదరాబాదు 2, ఫిబ్రవరి 1965 మంగళవారం | 4 పేజీలు 7 పైసలు

ఐదురోజులపాటు ఆంధ్ర విశ్వవిద్యాలయ కళాశాలల మూసివేత

విశాఖపట్టణం, ఫిబ్రవరి 1: హిందీని అధికార భాషగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టుతున్నందుకు నిరసనగా ఆంధ్రవిశ్వవిద్యాలయ విద్యార్థులు గతనెల 29 నుండి సమ్మెచేస్తున్నారు. ఆంధ్రవిశ్వవిద్యాలయ అధికారులు నేటినుండి ఐదురోజులవరకు ఆంధ్ర విశ్వవిద్యాలయ కళాశాలల మూసివేయుటకు నిర్ణయించారు. విద్యార్థి నాయకులు వైస్ చాన్సలర్ నుం ప్రిన్సిపాల్ ను కలసి రాష్ట్రపతి శ్రీ వద్దకు హిందీకి నిరసనను తెలిపేందుకు రాయబారవర్గాన్ని పంపుతామని తరగతుల ఆపివేయలసినదిగా కోరారు. వైస్ చాన్సలర్ ఈ కోర్కెను అంగీకరించారు.

వైద్య కళాశాలల నిర్వహణకు ప్రత్యేక స్వతంత్ర సంస్థ

ప్రస్తుతం వైద్య నిపుణుల ప్రవర్తనలపట్ల డా॥ ముదలియార్, డా॥ కొఠారీల తీవ్ర విమర్శ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1

మనదేశంలో వైద్యవిద్యాభివృద్ధికి తగు నిధులను నిర్వహించడానికి యూనివర్సిటీ గ్రాంట్ల కమిషన్ తరహా వ్యవస్థ ఒకటి అవసరమని కమిషన్ అధ్యక్షుడు డా. డి. ఎస్. కొఠారి నేడు అన్నారు.

వైద్య విద్యాభివృద్ధి వ్యవహారాల భారతీయసంస్థ ఐదవ వార్షిక సమావేశాన్ని నేడు ప్రారంభిస్తూ డా॥ కొఠారి తాను ఉద్దేశిస్తున్న సంస్థ ద్వారానే దేశంలో వైద్యవిద్యా పథకాలకు ఆరోగ్యశాఖద్వారాను, ఇతర మార్గాలద్వారాను సమకూరిన ధనం పంపిణీ కావాలని ప్రతిపాదించారు. ఈ వ్యవస్థలో ముఖ్యంగా వైద్య నిపుణులే ఉండాలనీ, వైద్య నిపుణులకు వైద్య పథకాల అమలు విషయంలో ప్రాధాన్యత ఇస్తేనే సరైన ప్రగతి సాధ్యమని డా॥ కొఠారి ప్రస్తావించారు కూడా. యూనివర్సిటీ గ్రాంట్ల కమిషన్ సహకారంతో ఈ వైద్య విద్యావ్యవస్థ సక్రమంగా వ్యవహరించగలదని ఆయన భావించారు.

వైద్య ఉన్నతోద్యోగ శాస్త్రీయ వ్యవస్థగా ప్రపంచంలో స్థిరపడిపోయింది. అట్టుంటి పరిస్థితిలో పూర్వం వేద ఆయుర్వేదమనీ, అలోపతి అనీ, హోమ్యోపతి అని భిన్న తరహాల వైద్యాన్ని గుర్తించడం కూడా అర్థంలేనిపని. ఇనుపత్రుల్లో ఈ అన్ని తరహాల వైద్యుల్ని నియమించవలసిన తరుణం వచ్చింది. అప్పుడు రోగి తన శరీరస్థితికి ఏది అనువైన వైద్య పద్ధతియో తానే నిర్ధారించుకోగలుగుతాడు అని డా॥ కొఠారీ అన్నారు.

కొన్ని వైద్య కళాశాలల స్థితిగతుల్ని పేర్కొని డా॥ కొఠారీ అక్కడ పనిచేసేనిపుణుడి తమ కాలంలో సగం కాలాన్ని సచివాలయంచుట్టు తిరుగుతూనే గడుపుతాంనీ, కాలేజీలోగాని, ఆసుపత్రిలోగాని వారు పని చేయడం పక్కన్నుంచి అనీ తీవ్రంగా విమర్శించారు.

వైద్య కళాశాలలు యూనివర్సిటీ పద్ధతుల్లో నిర్వహించడానికి, వృత్తి రీత్యా నిపుణులైన వైద్యులే యీ కళాశాలల నిర్వహణకు ఎన్నకోవాలనీ, ఆ కాలేజీలకు ధన సంపత్తి వేరే స్వతంత్ర సంస్థ సమకూర్చాలనీ డా॥ కొఠారీ వివరించారు.

ప్రపంచ వైద్య విద్యా సమ్మేళనం అధ్యక్ష పదవికి డా. ముదలియార్ ఎన్నుకోబడ్డారు. డా॥ ముదలియార్ ప్రసంగిస్తూ వైద్యులు, సర్జన్లను 'స్పెషలిస్టులు'గా అనుభవంలేకుండానే గుర్తించే పద్ధతిని విరమించారు. పోస్టు గ్రాడ్యుయేట్ డిగ్రీ ఉన్నతమా॥ కాన ప్రతివారూ స్పెషలిస్టు కాజాలరని ఆయన విమర్శించారు. ప్రత్యేకమైన శిక్షణతనాన్ని అర్జించడమే శిక్షణాల్లో మాసాల్లో జరిగేపనికాదనీ, శస్త్రచికిత్సాశాస్త్రాన్ని సంపూర్ణంగా పరిశీలించి పరీక్షించినమీదటనే గుర్తింపు లభించవలయాలని డా॥ ముదలియార్ హెచ్చరించారు.

....—

అదనముగా ముస్లింలకు చక్కెర

హైదరాబాద్, ఫిబ్రవరి 1

రంజాన్ పండుగ సందర్భముగా తక్కువ ఆదాయవర్గాల ముస్లిము కార్డు హోల్డర్లకు అర్ధకిలోగ్రాము, [illegible] కిలోగ్రాము చక్కెర [illegible] డిపోలకు, [illegible] కంట్రోలు వ్యాపారస్థులకు [illegible] పత్రికాప్రకటన చేయ[illegible]

జి[illegible]

[illegible] వర్గాల కార్డులుగల [illegible] కిలోగ్రాముల [illegible] ప్రభుత్వ [illegible] అదేరీతులు

మార్కండేయ-వరం

ఆంధ్ర ప్రదేశ్ ముతక రకం ధాన్యాలఉత్తర్వు

హైదరాబాద్, ఫిబ్రవరి 1

ఆంధ్ర ప్రదేశ్ ముతక రకం ధాన్యాల -ఎగుమతి నియంత్రణ- ఉత్తర్వులోని 8వ క్లాజు కింద పరిమిట్లు జారీ చేసే అధికారాన్ని ఆంధ్రప్రదేశ్ సివిల్ సప్లయి డైరెక్టర్లకు పై ఉత్తర్వులోని 4వ క్లాజు క్రింద ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని తమ అధికార పరిధిలో పరిమిట్లు జారీచేసే అధికారాన్ని కలెక్టర్లకు, జిల్లా సప్లయి అధికారులకు సివిల్ సప్లయి తహసీల్దార్లకు, పై ఉత్తర్వులోని 5వ క్లాజు క్రింద ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తమ అధికార పరిధిలో పర్మిట్లు జారీచేసే అధికారాన్ని రెవిన్యూ ఇన్స్పెక్టర్ హోదాకు తక్కువగాని రెవిన్యూ శాఖ అధికారులకు, ఫుడ్ ఇన్స్పెక్టర్ హోదాకు తక్కువగాని సివిల్ సప్లయి శాఖ అధికారులకు, కమర్షియల్ టాక్స్ ఇన్స్పెక్టర్ హోదాకు తక్కువగాని కమర్షియల్ టాక్స్ శాఖ అధికారులకు, మోటారు వెహికిల్ ఇన్స్పెక్టర్ హోదాకు తక్కువగాని ట్రాన్స్పోర్టుశాఖ అధికారులకు, ప్రభుత్వము యిచ్చింది.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్థానిక ప్రధాన కార్యాలయానికి నిన్న ప్రారంభోత్సవము చేశారు.

అతివాద కమ్యూనిస్టుల వాదన

ప్రధాని శ్రీ శాస్త్రి ఖండన

త్రివేండ్రం, ఫిబ్రవరి 1

భారత ప్రధాని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి వామపక్ష కమ్యూనిస్టుపార్టీని గతరాత్రి తీవ్రంగా విమర్శించారు.

చైనా దురాక్రమణ వ్యవహారంలో చైనాను భారతదేశాన్ని ఒకేస్థాయిలో నిలిపి అతివాదులు వాదించడంపట్ల శ్రీ లాల్ బహదూర్ విమర్శించారు.

నగర మధ్యంలోగల చంద్రశేఖరన్ నాయర్ స్టేడియంలో రాత్రి జరిగిన బహిరంగసభలో మాట్లాడుతూ శ్రీ శాస్త్రి ప్రస్తుత ప్రతిష్టంభనకు భారతదేశమే మూలకారణమైనట్లు అతివాదులు చిత్రించడాన్ని ఖండించారు.

వ్యాపారస్తుల్లో నీతినిజాయితీ పాటింపునకు నిఘా సంఘం

హైదరాబాదు, ఫిబ్రవరి 1

వ్యాపారములో నీతి నియమాల పాటించేందుకు తెలంగాణా ధాన్య వ్యాపారస్తులు బియ్యం మిల్లర్ల సదస్సు నేడు నిఘా సంఘాన్ని ఏర్పరచుటకు యీ పాంతములోని అన్ని వ్యాపార కేంద్రాలలో దాని శాఖల ఏర్పరచుటకు తీర్మానించింది. ఈ నిఘా సంఘానికి ఆంధ్రప్రదేశ్ వాణిజ్య పరిశ్రమల మండలుల ఫెడరేషన్ అధ్యక్షులు ఎస్. రామాచార్ ప్రెసిడెంట్‌గా ఎన్నికయినారు.

ప్రభుత్వము నిర్ణయించిన ధరలకన్నా అధిక ధరలకు సరుకుల కొనరాదని నాణ్యతను పాటించాలని వ్యాపారములో నీతిని నిజాయితీని పాటించాలని ఈనిఘా సంఘము వ్యాపారస్తులు మరియు మిల్లర్ల కోరినది. ప్రభుత్వాన్నుగూడా ఈనిఘా సంఘాన్ని గుర్తించుటకు కోరనైనది.

'బుడాపెస్టు' నృత్య, సంగీత బృందం

భారత దేశం పర్యటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1

హంగేరి నుంచి "బుడాపెస్టు" నృత్య, సంగీత బృందం ఒకటి ఫిబ్రవరి 11వ తేదీన బొంబాయికి వస్తున్నది. ఈ బృందము మన దేశములో నెలరోజులు పర్యటిస్తుంది. ఇందులో 88 మంది సభ్యులుంటారు. వీరిలో 12 మంది వనితలు. హంగేరి, భారత దేశాలు ఏర్పాటు చేసుకొన్న సాంస్కృతిక వినిమయ కార్యక్రమము క్రింద యీ బృందము వస్తున్నది.

ఈ బృందము బొంబాయి, హైదరాబాదు, ఢిల్లీ, చండీగఢ్, జైపూర్ నగరాలలో ప్రదర్శనలిస్తుంది. మార్చి 11వ తేదీ బొంబాయినుంచి బయలుదేరి జపాన్లో వెళ్ళుతారు.

పార్లమెంటు బడ్జెట్ సమావేశం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1

ఈనెల 17వ తేదీన ప్రారంభమయ్యే పార్లమెంటు బడ్జెట్ సమావేశము శాసన నిర్మాణ కార్యక్రమానికన్నా ఆర్థిక విషయాలపైనే ఎక్కువగా సమయాన్ని వినియోగించగలదు.

లోకసభ మే 7వ తేదీ వరకు సమావేశమవుతుంది. మే 5వ తేదీ వరకు ఆర్థిక బిల్లు పరిశీలన పూర్తి కాగలదు.

ఫిబ్రవరి 27వ సాయంత్రము ఐదు గంటలకు కేంద్ర బడ్జెట్ ప్రతిపాదించబడుతుంది. లోకసభ ఆరోజు ప్రత్యేకముగా సమావేశము కాగలదు.

రైల్వే బడ్జెట్ ఫిబ్రవరి 18న ప్రవేశపెట్టబడుతుంది.

రాజ్యసభ మార్చి 24వ తారీఖున వాయిదా పడి తిరిగి మే నెలలో సమావేశమవుతుంది.

చెరువు లోతట్టు భూముల సేద్యంపై వేసేజరిమానాలు

రైతుల ఇబ్బందుల పరిశీలనకు పి. సి. సి. చే కమిటీ నియామకం

-మా విలేఖరి-

హైదరాబాదు, ఫిబ్రవరి 1

చెరువు లోతట్టు భూములు ఇతర పోరంబోకు భూములసాగుచేసే రైతులపై ప్రభుత్వం జరిమానాలు విధిస్తున్నందువల్ల వారి ఇబ్బందులు పెరుగటమే కాక యీ భూముల సేద్యాన్ని నిరోధించడము వల్ల వ్యవసాయ ఉత్పత్తుల హెచ్చింపు కుంటు పడుతున్నదని అందువల్ల పి. సి. సి. రైతుల ఇబ్బందుల విచారణకు కమిటీ సభ్యులతో ఒక కమిటీని నియమించినదని, ఈకమిటీ సిఫారసులు ప్రభుత్వానికి నివేదిస్తుందని నేడు శ్రీ పి. తిమ్మారెడ్డి తెలిపారు.

కృష్ణా గోదావరి డెల్టా ప్రాంతాలలో నీటి ప్రవాహపు తీరులు మారుతుండటంవల్ల కొన్ని లంకలు మునిగిపోయి ఏండ్ల తర్వాత మళ్ళీ నదీ ప్రవాహము మారినప్పుడు బయటికి వస్తుంటాయని ఇట్టి లంకలలో సేద్యం జరుగనప్పుడు కూడా వానిపై పన్ను వసూలు చేయబడుతుందని ఈ విధానాన్ని ప్రభుత్వము మార్చుకోవాలనీ ఇట్టి భూములలో సేద్యము జరుగనప్పుడు పన్నువసూలు చేయడము సముచితము కాదని తమ అభిప్రాయమని పి. సి. సి. అధ్యక్షులు అన్నారు.

మన రాష్ట్రములో భూముల సర్వే సెటిల్ మెంట్ గడచిన 80 సంవత్సరాల నుండి జరుగలేదని భూముల పునర్ వర్గీకరణ జరుపబడటము అవసరమని పి. సి. సి అధ్యక్షులు సూచించారు.

ఆంధ్రప్రదేశ్‌కు రేపటిన జవహర్ జ్యోతి ఆయాజిల్లాలకు వచ్చినప్పుడు అన్ని గౌరవాలతో దానికి స్వాగతం చెప్పాలని జిల్లా కాంగ్రెసు కమిటీలకు ఆదేశము పంపబడినదని శ్రీ తిమ్మారెడ్డి తెలిపారు. జవహర్ జ్యోతి విజయవాడకు ఈనెల 8వ తేదీన వస్తుంది. దీనికి ఎ. పి. సి. సి. కార్యదర్శులలో ఒకరగు లక్ష్మణదాస్ స్వాగతము చెప్పారు.

....—

వార్తా పత్రికలకుసంబంధించిన వివరాల సేకరణ

న్యూఢిల్లీ ఫిబ్రవరి 1

వార్తాపత్రికా సంస్థలు, వార్తాసేకరణసంస్థలపర్యాటనిర్వహణకుసంబంధించిన అంశాలపై సమాచారం సేకరించే నిమిత్తం భారతవార్తా పత్రికల రిజిస్ట్రారు ఆయా వార్తా పత్రికలకు వివరణ ఫారాలు పంపడం జరిగింది. ఆయా పత్రికల సర్క్యులేషను, యాజమాన్యము, ఇతర వివరాలు సేకరించే నిమిత్తం వార్షిక నివేదిక శాలుకు ఫారాలు ఇంతకు ముందే పంపడం జరిగింది.

గత సంవత్సరం పత్రికల రిజిస్ట్రార్ కార్యాలయంలో పేరు నమోదు చేసిన దాదాపు పదివేల వార్తాపత్రికలు వారపత్రికలలోనూ ఆరు వేలకు పైచిలుకు పత్రికలు సరాసరిలో సమాచారము అందచేయడం జరిగింది. అన్ని పత్రికలనుంచి కూడా ఇలా సమాచారము సేకరించడానికిగాను అవసరమైన వివరాలు ఇస్తూ ఈ ఫారాలు పూర్తి చేసి 1966 ఫిబ్రవరి 28 తేదీలోగా పంపవలసిందిగా పత్రికల యజమానులను కోరడమైంది. వార్తా పత్రికలతోపాటు, పక్ష పత్రికలు, మూడు వారాల కొకసారి ప్రచురితమయ్యే పత్రికలు కూడా ఈ కొత్త ఫారాలు పూర్తి చేసి సాధ్యమైనంత త్వరలో పత్రికల రిజిస్ట్రారుకు పెగ్స్ బిల్లానిమీలా అంద చెయ్యవలసి ఉన్నది.

రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డుసిబ్బంది యూనియన్ ఎన్నికలు

హైదరాబాదు, ఫిబ్ర 1

నిజాంసాగరు పవర్ హౌస్ -నిజాంసాగర్- లో పనిచేస్తున్న 200 మంది కార్మికులు జనవరి 29 న జాన్ పీటర్ అధ్యక్షతన సమావేశమై భారత జాతీయ కేంద్రపు యూనియన్ కాంగ్రెసు ఆంధ్రప్రదేశ్ శాఖకు అనుబంధించి పనిచేయడానికి నిర్ణయించుకొని ఈ దిగువ కార్యకర్తలను రాష్ట్రవిద్యుచ్ఛక్తి బోర్డు సిబ్బంది యూనియన్‌కు ఎన్నుకున్నారు:

శ్రీయుతులు జి. సంజీవరెడ్డి ఎం. ఎల్. ఏ. -అధ్యక్షులు-, డి. లక్ష్మణ్ రావు -ప్రధాన కార్యదర్శి-, జాన్ పీటర్ -ప్రాంతీయాధ్యక్షులు-, కె. సామ్యూల్ -ప్రాంతీయ కార్యదర్శి-, సయ్యద్ మసియుద్దీన్ -ప్రాంతీయ అధ్యక్షులు- తెలుగు కార్యదర్శి-, ఎస్. వి. సత్యార్ -కోశాధ్యక్షులు-, రామస్వామి, కాలరాజ్ విఠల్, ఖయాం -కార్యవర్గ సభ్యులు-.

గృహవసతి కల్పనపై తగుశ్రద్ధ ఆవశ్యకత

లేనిచో పరిస్థితి చెయిజారిపోవచ్చని కేంద్రమంత్రి ఖన్నా హెచ్చరిక

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1

గృహవసతి సమస్యను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తగు ప్రాధాన్యాన్ని ఇచ్చి పరిష్కరించనిచో ఆహార సమస్యవలెనే గృహవసతి సమస్య గూడా క్లిష్టతరంకాగలదని కేంద్రపనులు గృహవసతిశాఖా మంత్రి శ్రీ మెహరుచందు ఖన్నా నేడు హెచ్చరించారు.

విజ్ఞాన భవన్‌లో గృహవసతి కల్పనకయి ఆర్థిక సహాయాన్నిచ్చువిషయమై ప్రారంభమైన మూడురోజుల గోష్ఠిలో శ్రీ ఖన్నా హెచ్చరిక చేశారు. రోజురోజుకూ గృహవసతి సమస్య క్లిష్టతరమవుతున్నదన్నారు. ప్రణాళికలో గృహవసతి కల్పనకయి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకించిన కొద్దిమొత్తాల గూడా రాష్ట్ర ప్రభుత్వాలు వినియోగించుకొనలేకపోయినందుకు మెహర్ చంద్ ఖన్నా విచారాన్ని వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వాలు గృహవసతి కల్పనకయి ప్రత్యేకించిన మొత్తాలఇతర పనులకు వాడుతుండటాన్ని విమర్శించారు.

సోషలిస్టు సమాజ వ్యవస్థలో ఆహారంవలెనే ప్రజల గృహవసతి కల్పనకు అధికప్రాధాన్యముండవలెను మూడవ ప్రణాళికలో గృహవసతి కల్పనకు రు 200 కోట్లు కేటాయింపబడిగా వాల్వ ప్రణాళికలో రు. 700 కోట్లు ప్రత్యేకింపబడుతున్నాయి.

సహకార సంఘాలకు పరపతిసౌకర్యంకొనసాగింపు

మత్స్యశాఖకు ఎదురుగా కార్పొరేషన్‌కు స్థలం కేటాయింపు

హైదరాబాదు, ఫిబ్రవరి 1

వేడిక్కడ సమావేశమైన రాష్ట్ర మంత్రివర్గ మండలి రాయలసీమ, తెలంగాణా ప్రాంతాలలోని సహకార సంఘాలకు ఆర్థిక సౌకర్యాలను చిన్న తరహా రైతులసహాయార్థమై కొనసాగించుటకు అంగీకరించినది. సాలీనా రాయలసీమలో రూ. 1,71 లక్షలు, తెలంగాణాలో రూ. 2 20 లక్షలు ఈ సంఘాలు నష్టపడుతున్నవి.

వివిధ బ్యాంకులలో సహకార పరపతి వాటాధనముక్రింద మొత్తం రూ. 28 లక్షలను పెట్టుబడి పెట్టటానికి కూడ నిశ్చయించబడినది. ఆంధ్రప్రదేశ్ స్టేటు కేంద్ర సహకార బ్యాంకుకు రూ. లక్షలు రాజమండ్రి, మచిలీపట్నం, భీమవరం, కాకినాడలలోని కేంద్ర సహకార బ్యాంకులకు చెరి రు.2 లక్షలు లభించగలవు.

రాష్ట్ర దేవాదాయ శాఖలోని ముగ్గురు డిప్యూటీ కమిషనర్లు, 11 అసిస్టెంటు కమిషనర్లు తమ ప్రాంతాలలోని నుమారు రెండు వందలకు పైగా దేవాలయాలను తనఖా చేయుటకు ఉపయోగించుటకు 15 జీపులు కొనాలని నిశ్చయించబడినది.

నగరంలో టాంకుబండువద్ద మత్స్యశాఖ డైరక్టరు కార్యాలయము ఎదుట వున్న 6,7 ఎకరాల స్థలాన్ని కార్పొరేషను కార్యాలయ భవనాలను నిర్మించుటకై వెంటనే కార్పొరేషనుకు అప్పగించాలని అంగీకరించబడింది.

రాష్ట్ర మంత్రివర్గ మండలి గత సమావేశంలో బషీరుబాగు ప్రాంతములో 'పూల్ బాగ్'ను ప్రభుత్వానికి కార్పొరేషను ఇవ్వకంతవరకు టాంకుబండువద్ద స్థలాన్ని ఇవ్వకూడదని నిర్ణయించుకొని నిర్ణయించబడిన సంగతి పాఠకులకు విదితమే. అప్పుడు "పూల్ బాగ్"ను ప్రభుత్వానికి త్వరలో అందచేయటానికి తగినచర్యలు గైకొనబడినవని కార్పొరేషన్ హామీ ఇచ్చిన దరిమిలా పై నిర్ణయము గైకొనబడినది.

....—

సాలారు జంగ్ మ్యూజియం

హైదరాబాద్, ఫిబ్ర 1

రంజాన్ పండుగ కారణముగా ఫిబ్రవరి 4వ తేదీ గురువారం సాలార్ జంగ్ మ్యూజియం మూసివేయబడును.

ఒరిస్సా వ్యవహారాలు :

ముఖ్యమంత్రిత్వానికి బీరేన్ మిత్రా రాజీనామా

భువనేశ్వర్, ఫిబ్ర 1

ఒరిస్సాగవర్నరు డా. ఎ. ఎన్. ఖోస్లాకు ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ బీరేన్ మిత్రా తమ రాజీనామాను అందచేశారని నేటిసాయంత్రం విశ్వసనీయముగా తెలిపింది.

ఒరిస్సా గవర్నరు ప్రస్తుతం భువనేశ్వర్‌లో లేరు. అందువల్ల ఈ రాజీనామా లేఖ ప్రత్యేకదూతద్వారా నేటిమధ్యాహ్నం ఢిల్లీకి పంపబడినది. డా॥ ఎ. ఎన్. ఖోస్లా సర్వదాలోయ అభివృద్ధి కౌన్సిల్ సమావేశములో పాల్గొనడానికి నేడు ఢిల్లీకి చేరుకోగలరు.

బీరేన్ మిత్రా ఇంతకుముందే ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రికి తమపదవికి రాజీనామా ఇవ్వదలుస్తున్నటుల లేఖ వ్రాశారు. దానిపై ప్రధాని ఎట్టి అభిప్రాయాన్ని వ్యక్తంచేసినదీ తెలియరాలేదు.

నేడు కాంగ్రెస్ హైకమాండ్ సభ్యులు కొందరితో బీరేన్ మిత్రా టెలిఫోన్ ద్వారా మాట్లాడినాడట ఒరిస్సా కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ కార్యదర్శికి వ్రాసిన లేఖలో బీరేన్ మిత్రా రాజీనామాను ప్రస్తావించారు. త్వరలో రాష్ట్ర కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ సమావేశాన్ని జరిపి కొత్తనాయకుని ఎన్నుకొని తమపైగల భారాన్ని తొలగించవలసినదిగా కోరారు.

....—

నాల్గవ ప్రణాళిక లోనే వ్యవసాయ కార్యక్రమాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1

నాల్గవ ప్రణాళిక వ్యవసాయ కార్యక్రమాలపై మార్చి ఏప్రిల్ నెలలందు రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్ర మంత్రాంగాలు మరియు ప్లానింగ్ కమిషన్ మధ్య వివరంగా చర్చలు జరుగుతవి. ప్లానింగ్ కమిషన్ సభ్యుడు త్రిలోక్ సింగ్ నేడు జాతీయాభివృద్ధి మండలియొక్క ఇరిగేషన్ కమిటీ సమావేశంలో ఈ విషయాన్ని తెలిపారు.

....—

శ్రీ ఎన్. జి. గోరే

వారణాసి, ఫిబ్రవరి 1

ప్రజా సోషలిస్టుపార్టీ జాతీయ కార్యవర్గం ఎన్. జి. గోరేను పార్టీ చైర్మన్‌గా ప్రొఫెసర్ గ్రేస్ను డిప్యూటీ చైర్మన్‌గా ఏకగ్రీవముగా ఎన్నుకున్నది.

హిందీకి వ్యతిరేకంగా నల్లజెండాల ఊరేగింపు

ఉదకమండలం, ఫిబ్రవరి 1

ఇక్కడికి ప్రభుత్వ ఆర్టు కళాశాల మరియు హైస్కూళ్ల విద్యార్థులు హిందీని అధికారభాషగా ప్రవేశపెడుతున్నందుకు నిరసనగా నల్ల జండాలతో ఊరేగింపు తీశారు.

తంజావూర్‌లో వేయిమంది ఉన్నత పాఠశాలవిద్యార్థులు ఒకసమావేశాన్ని జరిపి మద్రాసు ముఖ్యమంత్రి కామరాజ్ నాడార్ ఇవ్వాలనిరోరారు. పాండిచేరిలో రెండు కళాశాలల విద్యార్థులు 12 గంటల నిరశనదీక్షను హిందీకి వ్యతిరేకముగా ప్రారంభించారు.

....—

కేరళలో ఎన్నికల ప్రచారానికి ఎ.పి.సి.సి. కార్యకర్తల బృందం

-మా విలేఖరి-

హైదరాబాద్, ఫిబ్రవరి 1

కేరళ శాసనసభకు మార్చిలో జరుగనున్న ఎన్నికల సందర్భముగా కాంగ్రెసు ప్రచారాన్ని చేయుటకు ఆంధ్రప్రదేశ్ నుండి 10 మంది కాంగ్రెసు కార్యకర్తల బృందము ఎ. పి. సి. సి. కార్యదర్శి [illegible]

శ్రీ జి. సి. [illegible] దర్శరావు, గో[illegible] ప్రదేశ్ కాంగ్రెస్ సంవత్సరిక [illegible] శ్రీ పి. తిమ్మారెడ్డి నిధులకు ఈసమావేశాలు [illegible]గా 1966వ [illegible] తేదీలో

....—

జైలులో శ్రీ సంజీవయ్యకు హిందీ అభ్యాసం

బెంగుళూరు, ఫిబ్రవరి 1

కేంద్రపుక్కగసులు శాఖమంత్రిగా ఉన్న శ్రీ నీలం సంజీవరెడ్డి హిందీభాషా ప్రావీణ్యాన్ని సంపాదించదలచి జైలులో, స్వాతంత్ర్యోద్యమంలో ఆయనకు జైలుశిక్ష విధించినప్పుడు ఆ తీరుబడి కాలంలో హిందీనేర్చి మున్షీ ప్రేమచంద్ కథలువ్రాసి అర్థంచేసుకొనే నేర్పు గడించారు. జైలు నుండి బైటికి రాగానే హిందీ మాట్లాడేవారితో ఎక్కువ సహచర్యంలేక ఆ హిందీ భాషాజ్ఞానం ఆయనకు కొంత వెనకబడింది.

గతరాత్రి మైసూరు ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప 62వ జన్మదినోత్సవం సందర్భముగా జరిగిన సమావేశములో మాట్లాడుతూ శ్రీ సంజీవరెడ్డి దక్షిణాదివారు హిందీ నేర్చుకున్నంత మాత్రాన చాలదనీ నిరంతరం ఆ భాషలో పరిశ్రమ కూడా అవసరమనీ అన్నారు.

....—

చిన్న వార్తాపత్రికల స్థితిగతులు

నగరంలో దర్యాప్తు సంఘం కార్యక్రమం

హైదరాబాదు, ఫిబ్రవరి 1

వార్తాపత్రికల దర్యాప్తు సంఘము అధ్యక్షులు, శ్రీ ఆర్. ఆర్. దివాకర్ ఆనంఘంలో యితరసభ్యులూ యీనెల 7,8,9, తేదీలలో హైదరాబాదులో వార్తా పత్రికల సంపాదకులనూ, ప్రచురణ కర్తలనూ వాటికి సంబంధించిన సంస్థల ప్రతినిధులనూ కలుసుకుని సాక్ష్యం సేకరిస్తారు. ఈ సమావేశాలు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సెక్రెటేరియట్‌లో కమిటీ రూములో ఫిబ్రవరి 7వ తేదీ ఆదివారంనాడు మధ్యాహ్నం 3 న్నరగంటల నుంచి సాయంత్రము 5న్నర గంటల వరకూను, ఫిబ్రవరి 8వ తేదీ సోమవారం నాడు ఉదయము 10 గంటలనుంచి సాయంత్రము 5 న్నర గంటల వరకూను జరుగుతాయి.

ఈ సంఘంసభ్యులు యీ నెల 7వ తేదీ ఆదివారం నాడు ఉదయం 9 గం. 25 నిలకు విమానంలో ఢిల్లీ నుంచి హైదరాబాదు వస్తారు. ఫిబ్రవరి 9వ తేదీ మంగళవారంనాడు రాత్రి 8 గం. 5 నిలకు హైదరాబదునుంచి విమానంలో ఢిల్లీకి తిరిగి వెడతారు.

వార్తాపత్రికల స్వాతంత్ర్య పరిరక్షణ

శ్రీమతి ఇందిరాగాంధి

కృషికి అమెరికా ప్రతిభా రచయితల ప్రశంస

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1

ప్రపంచంలో ఒక దేశము నుంచి మరొక దేశానికి సమాచారము అందచెయ్యడంలో స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు పెంపొందించ చెయ్యడానికి ప్రశంసనీయమైన సేవ చేసినందుకుగాను శ్రీమతి ఇందిరా గాంధీకి అమెరికాలోని మూడు ప్రముఖ వార్తాపత్రిక రచయితల సంఘాలు ప్రశంసా వాక్యాలు లిఖించిన కంచులకము ఒకటి బహూకరించాయి. జనవరి 30వ తేదీన చికాగోలో జరిగిన ఈ బహుమతి ప్రదానోత్సవానికి వెయ్యిమందికి పైగా ప్రముఖ పత్రికా రచయితలు, టెలివిజన్, రేడియో ప్రసార సంస్థలకు చెందిన పెద్దలు హాజరయ్యారు.

....—

హైదరాబాదు, సికింద్రాబాదు జాతీయ సినిమా ఉద్యోగుల సంఘం

హైదరాబాద్, ఫిబ్రవరి 1

మొన్న చీఫ్ ఆపరేటరు శ్రీ వి. సత్యనారాయణ అధ్యక్షతన హైదరాబాదు, సికింద్రాబాదు జాతీయ సినిమా ఉద్యోగుల సంఘము సమావేశమై క్రింద కార్యవర్గ సభ్యులను ఎన్నుకొన్నది.

సలహాదారు, శ్రీ జి. సంజీవరెడ్డి శాసన సభ్యుడు, అధ్యక్షులు శ్రీ పి. యాదవరావు, ఉపాధ్యక్షులు శ్రీ ఆవిడ్ అలీ, శ్రీ ఖాసిం సాహెబ్, ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. ఎమ్. హెచ్. నియాజీ, కార్యదర్శులు శ్రీ వి. సత్యనారాయణ మురిశాల్, శ్రీ వి. ఎ. పద్మారావు, అర్థసైతింగు కార్యదర్శి శ్రీ మహమ్మద్ ఖాజా, కోశాధికారి శ్రీ మహమ్మద్ యాసీన్ 11 మంది కార్యవర్గ సభ్యులు కూడా ఎన్నుకోబడ్డారు.

దేశంలో వివిధ వార్తా పత్రికా సంస్థలు, వార్తా సేకరణ సంస్థల నిర్వహణపై పరిశీలన జరిపేందుకు ఈ సమాచారం ఉపయుక్తం అవుతుంది.

కృష్ణా జిల్లా నుండి బియ్యం సరఫరా

మచిలీపట్టణం, ఫిబ్ర 1

ఈసంవత్సరం జనవరి నెలలో మద్రాస్ మైసూరు కేరళ రాష్ట్రాలకు మచిలీపట్టణంనుండి 20 వేల టన్నుల అక్కుళ్ళు బియ్యం పంపబడినది. ఫిబ్రవరి నెలలో తిరిగి జిల్లానుండి రాష్ట్రంలోని కొరత ప్రాంతాలకు 35 వేల టన్నుల బియ్యం పంపడానికి ఏర్పాట్లు చేయబడుతున్నాయి.

గాంధీజీకి రష్యన్ పత్రికల జోహార్లు

మాస్కో, ఫిబ్రవరి 1

మహాత్మాగాంధి నిర్యాణ దినోత్సవము సందర్భంగా రష్యన్ పత్రికలు, రేడియో ప్రసారకేంద్రాలు ఆయనకు శ్రద్ధాంజలి ఘటించాయి. సామ్రాజ్యవాద వ్యతిరేక ఉద్యమంలో గాంధీజీ పాత్రను యివి ప్రశంసించి జోహార్లు తెలిపాయి.

దక్షిణాఫ్రికాలో జాతి విద్వేషవ్యతిరేక ఉద్యమంలో గాంధీజీ పాత్రను గురించి వార్తాపత్రికల్లోని వ్యాసాల్లో ప్రముఖంగా పేర్కొన్నారు.

గాంధీజీ బీదరపాలిట పెన్నిధి అనీ, రియోటాల్‌స్టాయ్ మిత్రుడని ఈ పత్రికలు ఉటంకించాయి.

మేజర్ జనరల్ సాహిబ్ సింగ్ సోఫ్రా వ్రాసిన ప్రత్యేక వ్యాసాన్ని మాస్కో రేడియో ప్రసారం చేసింది.

నేపా అభివృద్ధికి 18 కోట్ల పెట్టుబడి

తృతీయ ప్రణాళికలోకన్నా రెండున్నర రెట్లు అధికం

షిల్లాంగ్, ఫిబ్రవరి 1

నేపా ప్రాంతంలో అమలుచేయదలచిన వాల్గవ ప్రణాళికా కార్యక్రమాలకు 17.9 కోట్ల రూపాయల ఖర్చు కాగలదని ప్రణాళికా ముసాయిదాలో అంచనా వేశారు. తృతీయ ప్రణాళికలో పెట్టుబడికన్నా దాదాపు రెండున్నర రెట్లు అధికంగా వాల్గవ ప్రణాళికలో పెట్టుబడి పెడుతున్నారు.

రవాణా, కమ్యూనికేషనులు, విద్యుత్తు క్రింద ఎక్కువ ఖర్చు చేస్తున్నారు. నేపా ప్రభుత్వం ప్రణాళికా సంఘానికి వాల్గవ ప్రణాళిక ముసాయిదాను పంపింది.

ఫిబ్రవరి ప్రారంభంలో ప్రణాళికా సంఘ సభ్యులు నేపా అధికారులతో చర్చలు సాగిస్తారు.

కేరళ ఎన్నికలలో 21 స్థానాలకు జనసంఘ అభ్యర్థుల పోటీ

ఎర్నాకులం, ఫిబ్రవరి 1

మార్చిలో ఎన్నికలు జరుగనున్న కేరళ అసెంబ్లీ నియోజకవర్గాలు 138 లో 21 స్థానాలకు జనసంఘము

2-2-65 ఈ...

లైట్ రీ బోర్డు 14 ... తయారు ... అభ్యర్థులు వారి ... విషయంలో మరి ... రోజులలో నిర్ణయం ...

రేడియేషన్ ప్రమాదం తెలియజేసే పరికరం

లండన్, ఫిబ్రవరి 1

బంగీలలోకట్టి వస్తువులను బట్వాడాకు సిద్ధంచేసే పరిశ్రమలో రేడియేషన్ ప్రమాదాన్ని హెచ్చరికచేసే పరికరాన్ని బ్రిటన్‌లో ఒక సంస్థ తయారు చేసినది. ప్రమాదం జరిగే మేరకు రేడియేషన్ జరుగగానే ఈ పరికరం కూత కూస్తుంది. "మోడల్ బిఎన్ 188" అని దీనిపేరు. రేడియోధార్మిక శక్తి గల వస్తువులు బంగీలలో ఎంత రేడియో ధార్మిక శక్తి ఉన్నదీ పరీక్షించడానికి పనికి వస్తుంది ఈ పరికర

చైనా - బురుండి తెగ్రదెంపులు

పెకింగ్, ఫిబ్రవరి 1

బురుండీలో కమ్యూనిస్టులైన తన దౌత్య సంబంధాలు తెగతెంపులు చేసుకుంది. ఈ తెగతెంపులకు సంబంధించిన పత్రం బురుండీప్రభుత్వం చైనాకు అందజేసే ముందు రాజధాని బుజుంబూరాలోని చైనా దౌత్య కార్యాలయాన్ని పోలీసులు చుట్టుముట్టారు.

దౌత్య సంబంధాలు తాత్కాలికంగా నిలిపివేయబడినట్లు పంపబడిన పత్రాలపై బురుండీ నూతన ప్రధాని జూసెఫ్ కామినా సంతకం ఉంటాడు.

15 దినాల క్రితం బురుండీ ప్రధాని పీరీ టెంబాండాను హత్యచేసిన సంఘటనలో చైనా పాలు ఉన్నట్లు అనుమానించబడి ఈ చర్య గైకొనబడింది.

ఇంజన్ ఆయుర్దాయం తెలియజేసే పరికరం

లండన్, ఫిబ్రవరి 1

చూసీ చూడగానే ఒక ఇంజన్ ఎన్ని గంటలు లేదా ఎన్నిరోజులు పని చేసినదీ ఇంజన్లకూ, ఆవిరేటర్లకూ మాచి చేసే పరికరాన్ని ఒక బ్రిటిషు సంస్థ తయారుచేసినది. ఇట్టివి రెండు రకాలు 99,999.9 గంటలవరకూ చూపుతుంది ఈ పరికరం. ఆ తరువాత మళ్ళీ మొదటినుంచి ప్రారంభిస్తుంది. కర్మాగారాలలోని యంత్రాలవంటివి, ఎంతకాలంగా పనిచేస్తున్నది తెలుసుకొనడానికి ఉపయోగపడుతుంది.

చాంద్రమానోదినసంవత్సర మాఘశుద్ధ పాడ్యమి రా 12-8 ధనిష్ఠపూర్తి ఉ 10-35 మొ12-20 వరకు

(శాలివాహన శకము: 18-11-1886)

2-2-1965 మంగళవారము

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

2-2 1965

మంగళవారము

అఖిలభారత సాంస్కృతిక సమావేశము

హైదరాబాదు నగరములో

అఖిల భారత సాంస్కృతిక సమావేశము నొకదానిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము యేర్పాటు చేసినది. ఈ సమావేశములో కేంద్ర ప్రభుత్వ సాంస్కృతిక వ్యవహారాల మంత్రిగారు కేంద్ర సాంస్కృతిక వ్యవహారాల శాఖ ప్రతినిధులు, కేంద్ర సాహిత్య, సంగీత నాటక, లలితకళా అకాడమీల ప్రతినిధులు, వివిధరాష్ట్ర ప్రభుత్వాల సాంస్కృతిక వ్యవహారాల శాఖల ప్రతినిధులు, రాష్ట్రాలలో యేర్పాటైయున్న అకాడమీల అధ్యక్షకార్యదర్శులు డెలిగేట్లుగా పాల్గొనినారు. ఇటువంటి సమావేశము మనదేశములో జరుగుట ఇదియే మొదటి పర్యాయము. ఇకముందు యిటువంటి సమావేశాలు ప్రతిసంవత్సరము ఒక్కొక్క రాష్ట్రములో జరుగగలవని ఆశించుచున్నాము. ఈ సమావేశమును యేర్పాటు చేసిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, విశేషించి సాంస్కృతిక వ్యవహారాల మంత్రివర్యులు శ్రీ యం. ఆర్. అప్పారావుగారు అభినందించదగినవారు.

కేంద్రమునందును, రాష్ట్రాలలోను సాంస్కృతిక రంగములో అకాడమీలు కొన్ని సంవత్సరాలనుండి పని జేయుచున్నవి. వివిధరాష్ట్రాలలో విభిన్నస్థల ద్వారా సాంస్కృతిక కార్యక్రమాలు అమలు చేయబడుచున్నవి. నాటకశాలలు, ముఖ్యముగా ప్రతిరాష్ట్రములో రవీంద్ర కవీంద్రుని స్మృత్యర్థము నాటక కళా మందిరాలు నిర్మాణమై సాంస్కృతిక కార్యక్రమాలకు దోహదము గావించుచున్నవి. వివిధ అవార్డుల ద్వారా, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రచయితలకు కళాకారులకు బహుమానించుచున్నవి. ఈనాడు దేశములోని సాంస్కృతిక రంగమున నూతన చైతన్యము గోచరించుచున్నది. ఈ చైతన్యముతో కూడిన కృషి సరియైన మార్గమును అవలంబించవలసి యుండును. వివిధ సాంస్కృతిక సంస్థలు యీసత్యము గుర్తించి, అందుకు అనుగుణమైన కార్యక్రమాలను నిర్ణయించుకొని అమలు చేయవలసి యుండును.

భాషల లిపులు వేరైనప్పటికిని భారతీయ సాహిత్యములో యేకత్వము స్పష్టముగా గోచరించుచున్నది. కేవలము సాహిత్యమేగాక వివిధ సాంస్కృతిక శాఖలైన సంగీతము, చిత్రలేఖనము యే ప్రాంతములో యే రూపమున అభివృద్ధి చెందినప్పటికిని. వానిలో అంతర్వాహినిగా భారతీయత స్పష్టముగా గోచరించుచుండును. మన సాహిత్యములు, కళలు భారత దేశముయొక్క ఆత్మకు ప్రతిబింబములైయున్నవి. సమస్త భారతీయులకు యేకజాతిగా బంధించు సూత్రము మన సాంస్కృతిక రంగములో గోచరించుచున్నది. ప్రస్తుతము హైదరాబాదులో జరుగుచున్న సమావేశము యిందుకు మంచి ఉదాహరణమై యున్నది. భారతీయ సంస్కృతికి అనుగుణముగా, దేశకాల పాత్రములను దృష్టిలో నుంచుకొని, సమకాలీనములైన సత్ప్రభావాలను ఆవహించుకొని భారతీయ సంస్కృతి భవిష్యత్తులో పురోగమించవలసి యుండును. అకాడమీలు మొదలైన సాంస్కృతికసంస్థలు యీ మార్గమున కృషి చేయవలసి యుండును.

మన సాంస్కృతిక సంస్థలలో అధికారులజోక్యము ఉండకూడదని యీ సమావేశములో కేంద్ర సాంస్కృతిక వ్యవహారాల మంత్రిగారు ఉద్ఘాటించినారు. సమావేశమును ప్రారంభించుచు సాంస్కృతిక సంస్థలకు ప్రభుత్వము నుండి యితోధికమైన సహకారము భవిష్యత్తులో లభించవలెనని ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రిగారు వివరించినారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో సాంస్కృతిక సంస్థలపట్ల ప్రభుత్వము చూపుచున్న సానుభూతి, యిచ్చుచున్న సహకారము యితర రాష్ట్రాలకు మార్గదర్శకముగా నున్నది. నాలుగవ పంచవర్ష ప్రణాళికలో సాంస్కృతి రంగమునకు హెచ్చు కేటాయింపులు జరుగవలసి యుండును. ప్రస్తుతము జరుగుచున్న సమావేశములో నాలుగవ పంచవర్ష ప్రణాళికను దృష్టిలో నుంచుకొని వివిధ సాంస్కృతిక రంగాలలో అమలు జేయవలసిన పథకాల విషయమై సమగ్రమైన చర్చలు జరిగి తగు నిర్ణయాలను తీసికొనుట జరుగగలదని విశ్వసించుచున్నాము మన దేశములో రచయితలు, కళాకారులు గ్రాసవాసోదైన్యము లేని జీవితమును గడుపుటకు కావలసిన వాతావరణము యేర్పాటు కావలసి యుండును. ఇందుకు అనుగుణమైన కృషి సంపూర్ణముగా జరుగగలదని ఆశించుచున్నాము

పి.ఎస్.పి. పునరుద్ధరణ

శ్రీ ప్రేంభాషిత్ కార్యదర్శిగా అడ్‌హాక్ జాతీయ కార్యవర్గం ఏర్పాటు

వారణాసి, ఫిబ్రవరి 1

అన్ని స్థాయిల్లో నూ మునుపటి వలెనే ప్రజా సోషలిస్టు పార్టీ యూనిట్లను పక్కా వ్యవస్థీకరించాలని నిన్న శ్రీ ఎస్. ఎస్. దిస్సేదీ అధ్యక్షతన జరిగిన ఒక సమావేశంలో నిర్ణయము గైకొనబడింది.

సంయుక్త సోషలిస్టు పార్టీ నుండి ప్రజా సోషలిస్టు పార్టీ విడిపోవాలని నిర్ణయం తీసుకున్న తదుపరి నిన్న సాయంత్రం ప్రజా సోషలిస్టు ముఖ్యులంతా కలిసి తమ పార్టీని పునరుద్ధరించి పునర్వ్యవస్థీకరించాలని నిర్ణయించారు.

శ్రీ ప్రేంభాషిత్ తాత్కాలిక కార్యదర్శిగా 12 మంది సభ్యులతో ప్రజా సోషలిస్టు పార్టీకై అడ్‌హాక్ జాతీయ కార్యవర్గం కూడా నిన్నటి సమావేశంలో ఏర్పాటైంది.

నేడు తాత్కాలికాధ్యక్షుని ఎన్నిక జరుగుతుంది.

ఉత్పత్తి పెరిగితేనే దేశ సౌభాగ్యం

ప్రధాని అభిభాషణ

త్రివేంద్రం, ఫిబ్రవరి 1

ఆహార విషయంలో యిచ్చుమి చు స్వయం సమృద్ధి సాధించబడితేతప్ప దేశంలో అధిక సంక్లిష్టత నడలదని ప్రధాన మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి నేడిక్కడ అభిప్రాయపడినారు.

అందువల్లనే ప్రభుత్వం ఆహారోత్పత్తికి వ్యవసాయానికి చతుర్థ పంచవర్ష ప్రణాళికలో అత్యంత ప్రాధాన్యతను ఇచ్చినదని ప్రధాని పేర్కొన్నారు.

ఇక్కడొక బహిరంగసభలో ప్రసంగిస్తూ; ప్రణాళికకు అనుబంధంగా; వ్యవసాయం కొరకు ప్రత్యేకంగా ఒక ప్రణాళిక ఉండవలెనని తాము సూచించామని కూడా ప్రధాని పేర్కొన్నారు. ఇతే వ్యవసాయంలో వినిమయ సరుకులు పరిశ్రమలు కూడా అభివృద్ధిచేయాలని ప్రధాని అన్నారు.

ఇటు పొలాలలోను, అటు కర్మాగారాలలోను ఉత్పత్తి పెరిగితేతప్ప ప్రజల అవసరాలు తీరడంకానీ, ధరలు అదుపులోనికి రావడంకానీ జరగదని ప్రధాని తెలియజేశారు.

ఆంధ్రవిశ్వసాహితీ కథానికల పోటీ గడువు పొడిగింపు

హైదరాబాద్, ఫిబ్ర 1

ఆంధ్ర విశ్వసాహితి ఇటీవలలో సాంఘిక కథానికల పోటీ ప్రకటించింది. ఉత్తమ కథలకు రు. 116, 75, 50 బహుమతులు యివ్వబడుతాయి. బహుమతి పొందిన కథలు ఆంగ్లంలోకి అనువదింపబడి ఆంధ్ర విశ్వసాహితి పత్రిక 'యూనిట్'లో ప్రచురింపబడుతాయి. ప్రవేశ రుసుము రు.1 కథలు పంపే ఆఖరు తేదీ మార్చి 31 వరకు పొడిగింపబడింది.

హిందీకి వ్యతిరేకంగా వాల్తేరుల విద్యార్థుల ఆందోళన

ముఖ్యమంత్రి వద్దకు రాయబార వర్గం పంపాలని నిర్ణయం

హైదరాబాదు, ఫిబ్రవరి 1

వాల్తేరులోని ఆంధ్రా విశ్వవిద్యాలయ విద్యార్థులు 500మంది మొన్న ఇంగ్లీషుభాషను నిలిపివుంచాలనే నినాదాలతో వూరేగింపు జరిపారు. దక్షిణాది విద్యార్థుల ఆందోళనకు వీరు సానుభూతి ప్రకటించారు.

వాల్తేరులోని మెడికల్ కాలేజి, ఎ.వి.ఎన్. కాలేజి, సెంట్ ఆంథోని హైస్కూల్ విద్యార్థులు వూరేగింపులో పాల్గొన్నారు.

పుంపీధులగుండా వీరు వూరేగింపు జరిపి విశ్వవిద్యాలయ ఆవరణలో చేరి ఒక తీర్మానం చేశారు. ముఖ్యమంత్రి వద్దకు ఒక రాయబార ఘానాన్ని పంపడానికి వైస్‌ఛాన్సలర్ అనుమతికోసం ఆయనను కలవాలని నిర్ణయించారు. ముఖ్యమంత్రిని కలిసేతవరకు ఆందోళన కొనసాగించడానికి వీరు నిర్ణయించారు. జనవరి 29నుంచీ యీ విద్యార్థులు హిందీని అధికారభాషగా చేయడాన్ని వ్యతిరేకిస్తూ సమ్మె చేస్తున్న విషయం తెలిసిందే.

కుష్ఠు వ్యాధి నివారణ చర్యలకు 17 కోట్ల రూపాయలు

చతుర్థ ప్రణాళికలో కేటాయింపు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1

నాల్గవ పంచవర్ష ప్రణాళిక క్రింద కుష్ఠు నివారణ పథకానికి 17.6 కోట్ల రూపాయలు కేటాయించారు. మరో 140 మంది మిలియన్ల ప్రజలుగల ప్రాంతానికి యిది వర్తింపచేస్తారు అంతేగాక మద్రాసు, ఆంధ్రప్రదేశ్‌లలో మిగిలిన ప్రజలనూ, యితర రాష్ట్రాలలో యిది అంటువ్యాధిగా వున్న ప్రాంతాలలోని ప్రజలనూ పరీక్షిస్తారు.

జాతీయ కుష్ఠు నివారణ పథకం అమలులో కలిసి పని చేస్తూ, కేంద్ర ప్రభుత్వానియొక్క గ్రాంట్లు పొందుతూన్న స్వచ్ఛంద సంస్థలు 82 వున్నాయి. వీటిలో చాలా సంస్థలు ప్రశంసనీయమైన సేవచేశాయి. కేంద్ర ప్రభుత్వం జాతీయ కుష్ఠు నివారణ పథకం ప్రవేశపెట్టడానికి ముందునుంచే ఈ సంస్థలు రంగంలో వున్నాయి.

భారతదేశంలో 25 లక్షల మంది కుష్ఠు రోగులున్నారని అంచనా, అయితే వారిలో సూటికి 20 మందిగల కుష్ఠు అంటువ్యాధి లక్షణాలు కలది. దేశంలోని కొన్ని ప్రాంతాలలో ప్రతి వెయ్యి మందిలో 40 మందికి ఈ వ్యాధి వున్నది. మద్రాసు రాష్ట్రంలోనూ, ఆంధ్రప్రదేశ్‌లోనూ అత్యధిక సంఖ్యలో కుష్ఠు రోగులున్నారు. ఆ రెండు రాష్ట్రాలలోను 11.6 లక్షల మంది కుష్ఠు రోగులున్నారు. ప్రపంచం మొత్తంమీద 14 మిలియన్ల మంది కుష్ఠు రోగులున్నారు.

భారతదేశంలో, కుష్ఠువ్యాధి అంటువాడ్యంగా వ్యాప్తిలోవున్న ప్రాంతపు జనాభా 80 కోట్లు మద్రాసు, ఆంధ్రప్రదేశ్‌లుగాక, అంటువ్యాధిగా యీ వ్యాధి ప్రబలివున్న రాష్ట్రాలు అరువున్నాయి. అవి యివి: బీహార్, పశ్చిమ బెంగాల్, ఒరిస్సా, మధ్య ఉత్తరప్రదేశ్, మైసూరు, మహారాష్ట్ర.

తొలి పంచవర్ష ప్రణాళిక క్రింద 1955లో కుష్ఠు నివారణ కార్యక్రమం భారీ ఎత్తున రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ప్రారంభించారు. మొత్తం 170 కుష్ఠు నివారణ యూనిట్లు, 400 సర్వే క్షణ కేంద్రాలు పనిచేస్తున్నాయి. ఇప్పటికి సుమారు 24 మిలియన్ల మందికి ఈ వ్యాధిని గురించి తెలియచెప్పడం జరిగింది. సుమారు 12.2 మిలియన్ల మందిని పరీక్షించడం జరిగింది.

తెహరాన్ సందర్శింప వలసిందిగా కబీర్‌కు ఆహ్వానం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1

మద్రాసు సమీపములో నూనె శుద్ధి కర్మాగారాన్ని నెలకొల్పేకంట్రాక్టు సంతకాలు చేయడానికి 1965 మార్చి మూడవ వారములో తెహరాన్ సందర్శించవలసిందిగా కేంద్ర పెట్రోలియము మంత్రి ఆచార్య హుమాయూన్ కబీర్‌ను ఇరాన్ నూనె కంపెనీ అధ్యక్షుడు డా॥ ఎం. ఎగ్బాల్‌ను ఆహ్వానించారు.

మొన్న ఇరాన్ ఆయిల్ కంపెనీ సభ్యులు డా॥ ఎగ్బాల్, శ్రీ కబీర్‌ను కలిసినప్పుడు యీ ఆహ్వానము అందచేశారు.

కేరళ ఎన్నికలకు పెకింగ్‌ముఠా అభ్యర్థులు

శ్రీ నంబూద్రిపాద్ చే జాబితాప్రకటన

కొట్టాయం, ఫిబ్ర 1

కేరళ ఎన్నికలలో పోటీ చేసేందుకు 'పెకింగు భక్త' వర్గానికి చెందిన 57 మంది అభ్యర్థుల జాబితాను ఈ వర్గం కార్యదర్శి శ్రీ ఇ.ఎం.ఎస్. నంబూద్రిపాద్ నేడు విడుదల చేశారు. వీరితో పార్టీ ఈ వర్గం మద్దతు చేస్తున్న ఇద్దరు ఇండిపెండెంట్ సభ్యుల పేర్లు కూడా ప్రకటించబడినవి.

తమ పార్టీ మొత్తం 76 స్థానాలకు పోటీ చేస్తున్నదనీ మిగతా అభ్యర్థుల పేర్లు త్వరలో ప్రకటించబడగలవని శ్రీ నంబూద్రిపాద్ పేర్కొన్నారు.

తాము మద్దతు చేస్తున్న ఇండిపెండెంట్ సభ్యులను ఈ జాబితాలో చేర్చలేదనీ, ఒక నేత జిల్లా స్థాయిలో ప్రస్తుతము జరుగుతున్న చర్చలు ఫలప్రదమైతే తాము కమ్యూనిస్టు పార్టీ అధికార వర్గంతో పొత్తు కలవవచ్చునని, ఆ పరిస్థితులలో మాత్రం ప్రస్తుత జాబితాలో కొన్ని మార్పులు సంభవమని శ్రీ నంబూద్రిపాద్ వివరించారు.

ఎన్నికలలో తమ వర్గానికి మెజారిటీ లభించినట్లయితే కమ్యూనిస్టు పార్టీ అధికార పక్షంతో కలిసి ఉమ్మడి ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయగలమని కూడా శ్రీ నంబూద్రిపాద్ నేడిక్కడ విలేఖరుల గోష్ఠిలో ప్రకటించారు.

శ్రీ నంబూద్రిపాద్ పాల్ఘాట్ జిల్లా పట్టంబి నియోజక వర్గం నుండి పోటీ చేస్తున్నారు.

భారతదేశంలో బ్రహ్మానందరెడ్డి హోంమంత్రి

నూనె, గ్యాస్ నిధులు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1

హోంమంత్రి డి. పి. మిశ్రా, రక్షణ మంత్రి టి. టి. కృష్ణమాచారి, పరిశ్రమల మంత్రి టి. టి. కృష్ణమాచారి, హోంమంత్రి టి. అంతర్జాతీయ పాత్రపట్ల మీద అభివృద్ధి చేయడానికి అవకాశాలున్నాయనీ ఆయన చెప్పాడు.

"భారత దేశంలో నూనె, గ్యాస్ నిలువలు బ్రహ్మాండంగా వున్నాయి. అక్కడ నూనె పరిశ్రమను యింకా అభివృద్ధి చేయడానికి అన్ని అవకాశాలున్నాయి" అని సోవియట్ దేశ మంత్రి, సోవియట్ దేశ ప్రభుత్వ భూగర్భ సంబంధ సంఘం అధ్యక్షుడూ అయిన ఎ. వి. నిదొరెంకో గత వారములో ఒక పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ అన్నాడు. భారత దేశములో నూనె సులభంగా లభిస్తుందని ఆయన అభిప్రాయపడ్డాడు.

సోవియటు దేశ ఆర్థిక, సాంకేతిక సహాయంతో నిర్మింపబడిన ఇరాన్ నూనె శుద్ధి కర్మాగారం పది లక్షల టన్నుల ప్రథమ దశ అధికారయుత ప్రారంభోత్సవములో పాల్గొనడానికి వచ్చిన ఎ. వి. నిదొరెంకో భారత దేశములో నూనె, గ్యాస్ నిధులను అన్వేషించడంలో ఆయిల్ ఎండ్ నేచురల్ గ్యాస్ కమీషన్ జరిపిన పనిని కొనియాడాడు. గుజరాత్, అస్సాములోని నూనె గనులను తాను సందర్శించిన విషయాన్ని ప్రస్తావిస్తూ అస్సాములో అప్పుడే రెండు నూనె గనులు కనుగొనబడ్డాయనీ, ఇంకొక దాని విషయంలో అన్వేషణ కొనసాగుతున్నదనీ చెప్పాడు. అస్సాములో నూనె నిధులు స్థిరమైనవి. రాజకీయ పరిస్థితిని అదుపుల్లో ఉంచుకుంటూ అక్కడ నూనె పరిశ్రమ అంతర్జాతీయ పాత్రపట్ల మీద అభివృద్ధి చేయడానికి అవకాశాలున్నాయనీ ఆయన చెప్పాడు.

గుజరాత్‌లో జరుగుతున్న నూనె, గ్యాస్ అన్వేషణ కార్యకలాపాలను మెచ్చుకొంటూ నిదొరెంకో అంక్లేశ్వర్ నూనె గనులలో పని అంతర్జాతీయ నూనె సాంకేతిక రంగంలోని అత్యంత ఆధునిక పద్ధతుల ననుసరించి కొనసాగుతున్నదనీ అక్కడ లభించే నూనె చాలా ఉన్నత తరగతికి చెందినదనీ చెప్పాడు.

ఇప్పటి వరకూ నూనె గనులేవీ కనుగొనబడక పోయినా, కాలికట్ సమీపంలో పశ్చిమ తీరాన నూనెలభించే అవకాశాలు చాలా వున్నాయని నిదొరెంకో అభిప్రాయపడ్డాడు. ఆ ప్రాంతపు భూగర్భ సంబంధ సమాచారము యీ విషయాన్ని వెల్లడి చేస్తున్నది.

జాతీయ నూనె పరిశ్రమను అభివృద్ధి చేయడంలో భారత దేశానికి అన్ని విధాల విజయం చేకూరాలని కాంక్షిస్తూ ఎ. వి. నిదొరెంకో సోవియట్ దేశం యీ విషయంలో భారత దేశానికి ఇక ముందు కూడా సహాయం చేస్తూనే వుంటుందన్నాడు.

స్టేట్ బ్యాంక్ హైదరాబాద్ సర్కిల్ ప్రారంభోత్సవం

బ్యాంకింగు సౌకర్యాల విస్తరణకై వ్యవస్థ వికేంద్రీకరణ అవసరమని ముఖ్యమంత్రి వివరణ

హైదరాబాదు, ఫిబ్రవరి 1

నూతనముగా నగరంలో స్టేట్ బ్యాంకాఫ్ ఇండియా హైదరాబాదు సర్కిల్ ఏర్పాటైదాని కేంద్రీకరణకై యీ ఉదయం ముఖ్యమంత్రి శ్రీ కాసుబ్రహ్మానందరెడ్డి ప్రారంభోత్సవం జరిపారు. ఈ సర్కిల్ అధీనంలో 103 కార్యాలయాలు ఉంటాయి. ఇవికాక స్టేట్ బ్యాంకు అనుబంధ వ్యవస్థలకు చెందిన 79 కార్యాలయాలు ఈ సర్కిల్ క్రిందికి వస్తాయి.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి తమ ప్రారంభోపన్యాసంలో బ్యాంకింగ్ విధానపు వికేంద్రీకరణ జరుగడము అత్యవసరమనీ అప్పుడే సువ్యవస్థితముగా బ్యాంకులు ఆయా ప్రాంతాల ప్రయోజనాలను అదుకొనగలుగుతాయనీ అన్నారు. - ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికంగా వెనుకబడింది. ఈవ్యత్యాసము తొలగించబడాలని ప్రతివారూ అనుకుంటారు. కాని ఆ నిర్ణయాన్ని ఇంత వరకూ ఎవరూ అమలుపరచడం లేదు అని శ్రీ బ్రహ్మానందరెడ్డి విచారము వ్యక్తపరిచారు. ఈ దేశములో ప్రతి దేశాన్నీ ఒకేరీతిగా అభివృద్ధిపరచడానికి పూనుకొన్నప్పుడే దేశ సర్వతోముఖ ప్రగతికి ప్రజల్ని సముత్సాహపరుల్చి చేయగలుగుతామని ఆయన అన్నారు.

వ్యవసాయరంగంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రగతిస్థాయిలో ఉన్నందుకు లోటుప్రాంతాలకు ఏటా 7వ్వర లక్షల టన్నుల ధాన్యాన్ని సప్లయి చేయగలుగుతున్నందుకు తాను గర్విస్తున్నానని అంతకన్నా ఎక్కువ సహాయాన్నే అందజేయాలని కోరుకుంటున్నానని కూడా ఆయన పేర్కొన్నారు. అదనపు ధాన్యోత్పత్తికి తోడ్పడగల నాగార్జునసాగర్ ప్రాజెక్టు, తుంగభద్ర ఎగువకాలువలకై ఈయేడు, వచ్చేవేడు వ్యయానికిగాను అదనముగా 16కోట్లు ఇవ్వబడినట్లు కూడా శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు. ఈ పని ముందే జరిగి ఉంటే ఇప్పటి ఇబ్బందులు కూడా సంభవించి ఉండేవి కావని కూడా శ్రీ బ్రహ్మానందరెడ్డి హెచ్చరిక చేశారు.

స్టేట్ బ్యాంకాఫ్ ఇండియా అధ్యక్షుడు శ్రీ వెంకటప్పయ్య పాంగతోవ స్వాగతమిస్తూ వ్యవసాయరంగంలోనే కాక పారిశ్రామికంగా కూడా ఆంధ్రప్రదేశ్ ప్రగతిసాధిస్తున్నదనీ ఈ ప్రాంతానికి స్టేట్ బ్యాంకు తోడ్పాటు ఇతోధికంగా సాగుతున్నందుకు సంతోషంగా ఉందనీ ప్రస్తావించారు. ఇందువల్లనే స్టేట్ బ్యాంకు ప్రత్యేక హెడ్డాఫీసు నేడిక్కడ ప్రారంభించడానికి ఒకట్ట ప్రాధాన్యం వ్యక్తమవుతున్నదన్నారు. బ్యాంకు వ్యవస్థ ఎంతగా వ్యాపార వ్యవస్థ అయినప్పటికీ ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని దేశవ్యాప్త కృషికి నారుపోసి నీరుపెట్టుతోవాలని కూడా శ్రీ వెంకటప్పయ్య తెలిపారు. గ్రామ, గ్రామాలకు బ్యాంకింగ్ సౌకర్యాలు అందుబాటు కావాలన్నా వాటిని సమర్థవంతముగా నిర్వహించాలన్న బ్యాంకింగ్ వ్యవస్థ వికేంద్రీకరణ ముఖ్యమని కూడా శ్రీ వి. వెంకటప్పయ్య ముఖ్యమంత్రి అభిప్రాయాన్ని బలపరిచారు.

స్టేట్ బ్యాంకాఫ్ ఇండియా స్థానిక హెడ్డాఫీసు వల్ల స్టేట్ బ్యాంకాఫ్ హైదరాబాదుతో కూడా లావాదేవీలు సుకరమై ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ పారిశ్రామిక వ్యాపారవృత్తి ప్రయోజనాలకు లాభం చేకూరగలదని శ్రీ వెంకటప్పయ్య వివరించారు. స్టేట్ బ్యాంకు విస్తరణపథకం క్రింద 1968 నాటికి ఈ హైదరాబాద్ సర్కిల్ అధీనము క్రింద 228 కార్యాలయాలు ఉండగలవని కూడా ఆయన సూచించారు.

ముఖ్యమంత్రి తన ప్రసంగంలో ఈ బ్యాంకు పరిధి క్రింద నెల్లూరు, చిత్తూరుజిల్లాలు లేనందుకు విమర్శిస్తూ తనకనేక లేఖలు వచ్చినట్లు ప్రస్తావించి ఆ జిల్లాలను కూడా హైదరాబాదు సర్కిల్ క్రిందకు చేర్చుకోవలసిందిగా స్టేట్ బ్యాంకు వ్యవస్థవారికి విజ్ఞప్తి చేశారు.

స్టేట్ బ్యాంకాఫ్ ఇండియా హైదరాబాదు సర్కిల్ తొలి కార్యదర్శిగా శ్రీ ఆర్. కె. తల్వార్ నేడే పదవి స్వీకరించారు. స్టేట్ బ్యాంకాఫ్ ఇండియా స్థానిక బోర్డు అధ్యక్షులుగా రాజా రాందేవరావు, శ్రీ ఇ.వి.వి రాఘవయ్య, శ్రీ రామారావు మాదెర్ల, శ్రీ ఆర్. కె. తల్వార్ ఎన్నికైనారు.

శ్రీ రాజారాందేవరావు ధన్యవాద సమర్పణతో ఉదయము సభాకార్యక్రమం ముగిసింది.

త్రొక్కిసలాటలో 29 మంది మృతి

గ్వాడలజారా (మెక్సికో), ఫిబ్ర 1

బలిసిన దున్నలతో పోరాడి వాటిని లోబరుచుకొనే క్రీడను తిలకించడానికి వచ్చిన జనసమూహం నిన్న త్రొక్కిసలాడుకున్న పరిస్థితిలో 29 మంది చనిపోయారని తెలుస్తున్నది.

బుల్‌రింగ్ నుండి బైటికి వెళ్ళేవారు, లోనికి ప్రవేశించేవారి మధ్య త్రొక్కిసలాట సంభవించింది.

మొట్టమొదట చిన్న పిల్లలు తమాషాగా ఒకరినొకరు త్రోసుకోడము ప్రారంభించారు. అదే పెద్ద త్రొక్కిసలాటగా మారిందని తెలుస్తున్నది.

ఒక స్త్రీ ఆత్మహత్య

వనపర్తి, ఫిబ్ర 1

జనవరి 26వ తేదీన ఉదయం స్థానిక కృష్ణదేవరాయ పాలిటెక్నిక్ ఆవరణలోని మంచినీటి బావిలోపడి ఒక స్త్రీ ఆత్మహత్యచేసుకున్నదని తెలియచున్నది.

దాదాపు 20సంవత్సరాల వయస్సుగల యీమె ఒక ఉపాధ్యాయుని భార్యఅని తెలిసింది. పోలీసు విచారణ జరుపుచున్నది.

ఆర్థికాభివృద్ధికి సంఘటిత కృషి

గజేంద్ర గడ్‌కర్ పిలుపు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1

ప్రజలు అంతరంగిక కలహాలను విస్మరించి కలిసికట్టుగా పనిచేయడము ద్వారా ఆర్థిక స్వాతంత్ర్యానికి కృషి చేయాలని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ గజేంద్ర గడ్‌కర్ నిన్న విజ్ఞప్తి చేశారు. సాంఘిక, ఆర్థిక స్వేచ్ఛలేని రాజకీయ స్వాతంత్ర్యము నిరర్థకమైనదనీ, అందువలన మనలను విడదీసే దు కారణమయ్యే ఏశక్తినైనా మనలో అశ్యతను పెంపొందించే ప్రతిపద్ధతిని అలంబించడము ద్వారా ఆర్థిక అభివృద్ధికి కృషి చేయాలని ప్రధాన న్యాయమూర్తి ఉద్బోధించారు.

నేటినుండి రిపబ్లికన్ పార్టీ ధ్యేయ విరమణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1

ఢిల్లీ స్టేట్ రిపబ్లికన్ కార్యవర్గం నిన్న అత్యవసర సమావేశాన్ని జరిపి నేటినుండి తమ సత్యాగ్రహాన్ని విరమించడానికి నిర్ణయించింది.

పార్టీ తమ ఆందోళనను విరమిస్తే సత్యాగ్రహుల దరిద్రుడులకు ప్రధాని శాస్త్రి రిపబ్లికన్ పార్టీ అధ్యక్షుడు శ్రీ గైక్వాడ్‌కు

నేత్రరాత్రి
ఎన్.టి.ఆర్ సంవత్సరి:
8 వెలలకు
జి విజయాపి ంహ
(ఆర్థ్రత పిటు)
డా: ఎన్. టి. రామారావు,
అంజలీదేవి, వహీదారెహమాన్,
రేలంగి, గుమ్మడి
దర్శకత్వం: సంగీతం:
యోగానంద్ టి. వి. రాజు
ప్రకాష్
మంగళ్ హోట్, హైదరాబాద్
ఆటలు: 2-30, 6-00, 9-30.

15వ వారం
వి. శాంతారామ్:
గీత్ గాయా పత్థరోనే
(తుమ్సుమన్ కలర్)
డా॥ రాజశ్రీ శాంతారాం, జితేంద్ర.
భారతి, సురేంద్ర, కె. దాటి.
దర్శకత్వం: వి. శాంతారాం
నౌరంగ్- హైదరాబాద్
ఆటలు: 2-45, 6-00, 9-30.
—విజయ రిలీజ్.

12 వ సంయుక్త వారం
రామదాసు
బసంత్ రాజేశ్వర్
ఆటలు: 1-00, 5-00, 9-00

2-30, 6-00, 9-30 గం.
మరియు శ్రీనివాస్- వరంగల్

నేడే చూడండి
మాధవ పొడక్షన్స్
పాండవ వనవాసము
దర్శకత్వం: K.కామేశ్వరరావు నిర్మాత: A.S.R ఆంజనేయులు
సాగర్- హైదరాబాద్ ప్యారడైజ్- సికింద్రాబాద్
ప్రతిరోజు 3 ఆటలు: 2-00, 6-00, 9-30

నేటి రాత్రి నేటి రాత్రి
విజయలక్ష్మి పిక్చర్స్
విజయసింహ
నిర్మాత దర్శకత్వం:
సుందర్ లాల్ నహాటా - దూండీ. బి. విఠలాచార్య
సంగీతం: రాజన్ - నాగేంద్ర.
తా: శాంతారావు, రాజశ్రీ, రాజనాల, సత్యనారాయణ, బాలకృష్ణ,
ఎస్. విజయలక్ష్మి, ఎస్. వరలక్ష్మి, గీతాంజలి.
జమ్ ఖుద్ మనోహర్
ఏర్ కండిషన్, హైదరాబాద్. సికింద్రాబాద్
ప్రతిరోజు 3 ఆటలు 2-45, 6-15, 9-30.
మరియు
మార్కండేయ-వరంగల్. ప్రభాత్-నిజామాబాద్



హైదరాబాద్-ఎ

బుధవారం ఫిబ్రవరి 3

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతము, కార్యక్రమ 6-40 అం-వా, 6-45 భక్తిరంజని, 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 సంకీర్తన, 7-30 ఎన్. ఎస్. శ్రీనివాస్: వేణువు 7-45 ఎల్. రాయన్న: క్లారినెట్ 8-00 అం-వా, 8-15 కె. శేషూ కాయ్: 8-30 ఎ. మృణాలిని.

మ॥ 11-45 ఉన్నత పాఠశాలలకు -ఉర్దూ-, 12-15 హైదరాబాదు ఎ వలె, 12-30 కార్మికుల కార్యక్రమము, -విజయవాడనుండి రిలే-, 1-00 మహిళా సమాజం స్త్రీల కార్యక్రమము 1-30 డి. అమేల్: వేణువు రామ్‌నారాయణ్: సారంగి 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-10 ఉ-వా, 2-20 అలీ అక్బర్ ఖాన్: సరోద్.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 ప్రస్తుతాంశము, 6-20 హైదరాబాదు ఎ వలె, 7-00 తె-వా, 7-15 హైదరాబాద్ ఎ వలె, 7-30 చిత్రకథంబరా 8-00 "బలహీనులు" 8-30 ఎల్. రాయన్న: క్లారినెట్ 8-55 ప్రస్తుతాంశం, 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 -ఢిల్లీ నుండి రిలే-, 9-45 పురందరదాసు కృతులతో 10-15 ఎల్. రాయన్న: క్లారినెట్ 10-30 అం-వా.

హైదరాబాద్-బి

89.42మీ(హైదరాబాద్ మాత్రమే)
ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె,
60.12మీ8-00 హైదరాబాద్ ఎ వలె,
42.02మీ(హైదరాబాద్ మాత్రమే)
మ॥ 11-45 కె. ఆర్. సుబ్రహ్మణ్యం 2-30 హైదరాబాదు ఎ వలె, 1-30 ఎన్. ఎస్. శ్రీనివాస్: వేణువు 1-40 హైదరాబాదు ఎ వలె, 2-10 కె. ఆర్. సుబ్రహ్మణ్యం: పురందరదాసు కృతులు.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాదు ఎ వలె, 6-20 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 హైదరాబాదు ఎ వలె, 8-30 ఎన్. ఎస. శ్రీనివాస్: వేణువు 8-55 హైదరాబాద్ ఎ వలె, 9-15 చెప్పుకోతగ్గ వార్తలు, 9-30 హైదరాబాదు ఎ వలె, 9-45 ఎ. మృణాలిని 10-30 హైదరాబాద్ ఎ వలె.

విజయవాడ

357.1 మీఉ॥6-30 సుప్రభోదయము, 6-40అం-వా, 6-45భక్తిరంజని:-హైదరాబాదునుండి రిలే-, 6-55 సూక్తిముక్తావళి 7-00 తె-వా, 7-15 చతురంగము 7-30 జి. కె. సుబ్రహ్మణ్యం 8-00 అం-వా. 8-15 లలిత సంగీతం 8-30 హైదరాబాదు ఎ వలె.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 మహిళా సమాజం 1-30 పి. వి. సుబ్బలక్ష్మి: లలిత సంగీతం 1-40 హిం-వా, 1-50 తె-వా.

వాడవాడలా రిపబ్లిక్ వార్తామాల

(తెలంగాణా వివిధ గ్రామాలలోని రిపబ్లిక్ దినోత్సవాల వార్తలు ప్రతి దినం మా కార్యాలయానికి చేరుతున్నాయి. వాటిని క్లుప్తంగా ఈ దిగువ ఇవ్వబడుతున్నాము — సం॥)

ఖిల్లా నిజామాబాదు

రిపబ్లిక్ దినోత్సవం ఖిల్లా నిజామాబాదులోని విద్యుత్ మాధ్యమిక పాఠశాల యందు అతివైభవముగా జరుపబడెను. ఉపాధ్యాయుల పర్యవేక్షణలో అయావర్గములందు కనులకింపగునట్లు అలంకరణము జరుపబడెను. ఉదయం ప్రభాత్ ఫేరీ, పతాకారోహణము, ఉపన్యాసములు జరుపబడి, మధ్యాహ్నం గేమ్సు కార్యదర్శి శ్రీ జ్ఞానోజీరావు వివిధ ఆటల పోటీలు నిర్వహించిరి. సాయంకాలం సాంస్కృతిక సాహిత్య కార్యక్రమములు శ్రీ ఎస్. భాస్కర్ భార్యులు, శ్రీ టి. నరసింహులు నాటికా, నృత్య ప్రదర్శనములు నిర్వహించిరి. స్వర్ణ, త్రిపురాంబ, భవాని యను చిన్నిపాపలు పాటలు పాడి పిచారు. శ్రీ బి. నారాయణ దారి ప్రధానోపాధ్యాయులు విశేషలగు విద్యార్థులకు బహుమతి ప్రదానము గావించిరి. గాజులపేటపీఠిపమ ఖులలోకెక్కై ఈప్రదర్శనలనే ఆపేట దౌర్జన్యంలో కూడా ప్రదర్శించారు.

జోగిపేట

జోగిపేట పట్టణంలో 16వ రిపబ్లిక్ దినోత్సవము అతివైభవముగా జరుపబడినది. ఉదయం బాలబాలికలు ప్రభాత ఫేరీలు జరిపిరి. కాంగ్రెసు కార్యాలయముపై, తహసీలు, బ్లాకు, మున్సిఫ్ కార్యాలయాలపై జాతీయ పతాకాలు ఎగురవేసిరి. ఉన్నత పాఠశాల, మాధ్యమిక బాలికల పాఠశాల విద్యార్థులు దీపాస్వీకారంచేసిరి. వ్యవసాయమార్కెటు భవనం, భూ తనఖా, పారిశ్రామిక సంస్థలు, గుమాస్తా సంఘం, యూనియన్ హమాలీ సంఘముల కార్యాలయాలపై కూడా పతాకోత్సవాలు జరిగాయి. సాయంత్రం జరిగిన క్రీడోత్సవములో గెలుపొందిన వారికి బహుమతులను బహూకరించారు. పిల్లలకు మిఠాయిలు పంచిరి.

నోముల

గణతంత్ర దినోత్సవము నోముల గ్రామములో అత్యంత వైభవోపేతముగ జరుపబడినది. మంగళ వాయిద్యములతో జరుపబడిన ఊరేగింపులో గ్రామ ప్రజలందరు ఉత్సాహముతో పాల్గొనిరి. ప్రధానోపాధ్యాయులు, శ్రీ కె. ఆప్పారావుచే పతాకారోహణము గావింపబడినది. ఆటల పోటీలు జరుపబడినవి. తర్వాత జరిగిన బహిరంగ సమావేశములో శ్రీ రాంసింగ్ బ్లాక్ డెవలప్ మెంటు ఆఫీసరు) శ్రీ విద్యా ప్రాముఖ్యతను వివరించి విద్యార్థుల విద్యాభ్యాసమందు ఉపాధ్యాయులకు తలిదండ్రులును సహాయపడవలసినదిగ కోరారు.

తదుపరి బి. డి. ఓ. చే బహుమతుల వినియోగమును, శ్రీ ఎస్. నరసింహారెడ్డి (ఉపసర్పంచ్) చే దాదాపు 60 మంది విద్యార్థులకు వస్త్రదానమును గావింపబడినది.

ఈ ఉత్సవములో ఇబ్రాహింపటన్ ఉన్నతపాఠశాల ఉపాధ్యాయులును పాల్గొనిరి. శ్రీ ఎ సుదర్శన్ వందన సమర్పణానంతరంము, అల్పాహార విందుతో సభముగిసినది.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 ప్రస్తుతాంశం 6-20 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 సరస వినోదిని 7-45 డాక్యుమెంటరీ చిత్ర సమీక్ష డి. ఎమ్. కె. గాంధి 7-55 విరాము సంగీతం, 8-00 నాటిక -ముద్రాసునుండి రిలే-, 8-30 ఫిల్మ్ సంగీతం, 8-45 వాద్య బృందము, 9-00అం-వా, 9-25 విరాము సంగీతం, 9-45 లలిత సంగీతం: పి. వి. సుబ్బు 10-00 లక్ష్మి జి. కె. సుబ్రహ్మణ్యం 10-30 అం-వా.

టైపు ఫౌండ్రీలకు ప్రభుత్వ సహాయం

శ్రీ అశోక్ సేన్ సూచన

కలకత్తా, ఫిబ్రవరి 1

దేశంలోని ముద్రణ, టైపు ఫౌండ్రి పరిశ్రమలకు ప్రభుత్వ సహాయం అవసరమని వాటికి కావలసిన ముడిపదార్థాలు సప్లయిచేసి, పెరుగుతున్న జనాభా అవసరాలను తీర్చాలని కేంద్ర న్యాయశాఖా మంత్రి శ్రీ అశోక్ సేన్ నిన్న ఇక్కడ ఉద్ఘాటించారు.

అఖిల భారత టైపు ఫౌండర్సు ద్వితీయ మహాసభకు శ్రీ సేన్ ప్రారంభోత్సవం చేశారు. అతడు రాష్ట్రపతి పెరుగుతున్నందున టైపు ఫౌండ్రి పరిశ్రమ అవసరమవుతున్నదని శ్రీ సేన్ అన్నారు. అలాయ్, తదితర ముడి పదార్థాలకొరతను ప్రస్తావించి, వాటి స్థానంలో యితర పదార్థాలను కనిపెట్టాలని ఆయన అన్నారు.

దామరచేడ

కాందూరు తాలూకా దామరచేడ గ్రామమునందు రిపబ్లిక్ దినోత్సవము అతివైభవముగా జరుపబడినది. గ్రామ పాఠశాల భవనము రంగురంగుల తోరణములచే అలంకరించబడెను. శ్రీ మొగులప్ప, శ్రీ అనంతరావుజోషి, శ్రీ రామప్ప మొదలగు ఉపాధ్యాయులు ఉపన్యసించారు. శ్రీ అనంతరావుజోషి పాఠశాలకు ఒక త్రాగుగడియ నిర్మించుటకు కోరగా అందరు ఏకగ్రీవముగా తమ యథాశక్తి సహాయమునకు వాగ్దానం చేశారు. తరువాత అల్పాహారవిందు, బాలలకు పాలు పండ్లు జరిగాయి.

చౌటుప్ల

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చౌటుప్లలో రిపబ్లిక్ దినోత్సవం ఘనముగా జరుపబడింది. జండా వందనము అనంతరం పిల్లలకు మిఠాయి పంచిపెట్టారు. ఆటల పోటీలు, వ్యాసరచన నిర్వహించబడినాయి సాయంకాలము సాంస్కృతిక కార్యక్రమాలకు శ్రీ కె.ఆర్. గోవిందరెడ్డి -ప్రెసిడెంటు, పంచాయత్ యిమ్మగల్ బ్లాక్- అధ్యక్షత వహించారు మూడవముగా విద్యార్థుల శ్రమదానంతో నిర్మించబడిన రంగస్థల వేదికకు ప్రారంభోత్సవము జరిగింది. పాఠశాల వార్షికసంచిక 'మణిమంజరి' ఆవిష్కరణ కూడా కావించబడింది వివిధ పోటీలలో నెగ్గినవారికి ప్రధానోపాధ్యాయులు శ్రీ జయదేవ్ బహుమతులు పంచారు.

మహబూబ్‌నగర్

గణతంత్ర దినోత్సవాలు ఒకరోజు ముందుగానే మహబూబ్‌నగర్‌లోని మధ్య రైల్వే సంఘ సంక్షేమ కేంద్రం ఆధ్వర్యాన ప్రారంభమయ్యాయి. నాటక పోటీలలో వెంకన్న పాపురం అనే నాటిక ఉత్తమమయిందిగా నిర్ణయింపబడి ప్రథమ బహుమతి పొందినది.

26వ ఉదయం పతాకోత్సవం జండా మైదానా జరిపారు. రైల్వే శాఖలో ఉద్యోగులు మధ్య రైల్వే ప్రాథమిక పాఠశాల విద్యార్థులు కవాతు ప్రదర్శనం, విన్యాసాలు జరిపారు. సాంఘిక సంక్షేమ కేంద్రం ఉపాధ్యక్షులు శ్రీ వి. ఎస్. రావు వందనం స్వీకరించారు. సాంఘిక సంక్షేమ కేంద్రం అధ్యక్షులు శ్రీ కె. వెంకటాచారి ప్రసంగించారు. స్త్రీలకోసం ప్రత్యేకంగా ఏర్పాటైన రంగవల్లి ముగ్గుల కార్యక్రమము పోటీ, శిశు ప్రదర్శనం, సాంఘిక సంక్షేమ కేంద్రము ఆధ్వర్యంలోనే ఏర్పాటయిన లలితకళల ప్రదర్శనము నకు డాక్టర్ శ్రీమతి లలిత వరప్రసాదరావు ప్రారంభోత్సవం చేశారు.

శ్రీ ఎం. వెంకటగోపాలాచార్యుల కర్నాటక సంగీతం వినిపించారు. కుమారి కైలాయతి రిహార్సు డాన్సింగ్ ప్రదర్శించబడింది.

పాత మొలుగర

ఉదయం స్థానిక పాఠశాల, తపాలా ఫీసు, మరియు కాటిబెల్లము పారిశ్రామిక సహకార సంఘము పైన శ్రీ బి. వెంకటరెడ్డి ఎ. ముత్తారెడ్డి పంచాయతీ మెంబర్లు మరియు గ్రామకరణము శ్రీ కొండయ్య జాతీయ పతాకము ఎగురవేశారు.

మహ్మద్ ఖాజా -ప్రధాన ఉపాధ్యాయులు- శ్రీ కొండయ్య పట్వారి ప్రసంగించారు. ఈ సందర్భములో గ్రామస్థులు "శ్రీ జవాహర్ లాల్ నెహ్రూ", శ్రీ లాల్ బహద్దుర్ శాస్త్రుల చిత్రపటాల సమక్షంలో గ్రామాభివృద్ధికి మేమందరము పరిశ్రమించి పని చేయుదుము అని శపథము చేశారు. తర్వాత శ్రీ ఎం. బిచ్చిరెడ్డి బాలురకు మిఠాయిలు పంచిపెట్టిరి.

ఆట పోటీలలో నెగ్గినవారికి శ్రీ ఎ. ముత్తారెడ్డి -విద్యా కమిటీ అధ్యక్షులు- బహుమతులు ఇచ్చిరి.

వనపర్తిలో

వనపర్తి టౌన్‌లో జనవరి 26న రిపబ్లిక్ దినోత్సవము వైభవోపేతంగా జరుపబడింది. ఉదయంవివిధ పాఠశాలల విద్యార్థులు ప్రభాత ఫేరీ జరిపారు అధికార, అనధికార ప్రముఖులు ఊరేగింపుగా వెళ్ళి ప్రభుత్వ కార్యాలయాలకు, పాఠశాలలకువెళ్ళి పతాకవందనోత్సవాల్లో పాల్గొన్నారు ప్రాథమిక పాఠశాల, కె. జి. పాఠశాల, మాధ్యమిక పాఠశాలల్లో విద్యార్థులకు పండ్లు, మిఠాయి పంచారు. పాలిటెక్నిక్ ఆవరణలో ఎన్.సి.సి. విద్యార్థులు కవాతు చేశారు.

సాయంత్రము విద్యార్థుల ఆటల పోటీలు, రాత్రి వినోదకార్యక్రమాలు జరిగాయి.

నందిపేట

రిపబ్లిక్ దినోత్సవ సందర్భమున ఉపాధ్యాయ బృందము, విద్యార్థులందరు ప్రభాత ఫేరీ జరిపారు శ్రీ ఎస్. వెంకటరావు (వ. ఉ.) పతాక వందనము జరిపారు. న. ఉ. శ్రీ దేవీ దాసరావు, శ్రీ జి. హన్మంతరెడ్డి, శ్రీ బి.లింగాద్రి, శ్రీ ఎస్.టి.హమ్మన్న ఉపన్యసించారు. విద్యాసంబంధ్యతులు బహుమతులు పంచారు.

టైపు ఫౌండ్రీలకు ప్రభుత్వ సహాయం

శ్రీ అశోక్ సేన్ సూచన

కలకత్తా, ఫిబ్రవరి 1

దేశంలోని ముద్రణ, టైపు ఫౌండ్రి పరిశ్రమలకు ప్రభుత్వ సహాయం అవసరమని వాటికి కావలసిన ముడిపదార్థాలు సప్లయిచేసి, పెరుగుతున్న జనాభా అవసరాలను తీర్చాలని కేంద్ర న్యాయశాఖా మంత్రి శ్రీ అశోక్ సేన్ నిన్న ఇక్కడ ఉద్ఘాటించారు.

అఖిల భారత టైపు ఫౌండర్సు ద్వితీయ మహాసభకు శ్రీ సేన్ ప్రారంభోత్సవం చేశారు. అతడు రాష్ట్రపతి పెరుగుతున్నందున టైపు ఫౌండ్రి పరిశ్రమ అవసరమవుతున్నదని శ్రీ సేన్ అన్నారు. అలాయ్, తదితర ముడి పదార్థాలకొరతను ప్రస్తావించి, వాటి స్థానంలో యితర పదార్థాలను కనిపెట్టాలని ఆయన అన్నారు.

ముక్కాల్

గణతంత్ర దినోత్సవ సందర్భమున ముక్కాల్ పాఠశాలయందు ఉదయం ప్రభాతఫేరీ జాతీయ పతాకారోహణము జరిగింది. ఆ నాటి ప్రాముఖ్యతను ప్రస్తుత పరిస్థితులలో విద్యార్థులు పౌరుల కర్తవ్యములు, కార్యతలను గూర్చి ప్రధానోపాధ్యాయులు ఉపన్యసించారు. పంచాయతి కార్యాలయం (రక్షక భవనము)నందు జాతీయ పతాకమును శ్రీ గడ్డం నర్సయ్య (పంచాయతి అధ్యక్షులు) ఎగురవేశారు. తదుపరి పంచాయతి భవనమునకు శ్రీ పోలీసు మల్లయ్య అధ్యక్షతన జరంగనభ ఏర్పాటు చేయబడినది. మధ్యాహ్నము బాల బాలికల ఆటల పోటీలు వక్తృత్వము వ్యాసరచన పోటీలు అధ్యాపకుల పర్యవేక్షణలో నిర్వహింపబడెను. తరగతి గదుల అలంకరణలు, పతకపు పుస్తకముల మరియు చేతివస్తువులు బాల బాలికలచే ప్రోగుచేయబడి తరగతి గదులలో ప్రదర్శింపబడినవి.

శ్రీ అరుగుల రాజారావుచే ఆటల పోటీలలోను సాంస్కృతిక ప్రదర్శనల్లోను ఉత్తమంగా ఎన్నికబడినవారికి బహుమతులను అందజేశారు. తర్వాత శ్రీ సుబ్రహ్మణ్యముశర్మ (ప్రధానోపాధ్యాయులు) ధన్యవాదాలర్పించారు.

తడపకలు

26 జనవరి ఉదయము విద్యార్థుల ఊరేగింపు జరిగినది. సర్పంచ్ పతాకము ఎగురవేశారు. శ్రీ నర్సాగౌడు -ప్ర.ఉ.- గణరాజ్యదినోత్సవ ప్రాముఖ్యతగూర్చి వివరించారు. శ్రీ విఠల్ -ప్ర.ఉ. భట్టాచార్య- నాయకుల త్యాగాన్ని గురించి ప్రసంగించారు.

సర్పంచ్ భూమారెడ్డి మాట్లాడుచూ గ్రామంలోపాట్టీలు పతకపాఠశాలకు స్వస్తి చెప్పాలన్నారు. ప్రజారోగ్యము అంటే ఇష్టము వచ్చినట్లు ప్రవర్తించుట, బలహీనులను భంగపరుచుట కాదన్నారు.

శ్రీ పోతన్న-పంచాయతిపక్షుడు- అధ్యక్షతన బాల బాలికలకు బహుమతులు ఇవ్వబడినవి.

శ్రీ చిన్నారెడ్డి మాజీ సర్పంచు మరియు వంజులు కలిసి ఒక టీచర్ పోస్టు కొత్తగా ఇవ్వమని శ్రీ డి.ఓ. గారికి విజ్ఞప్తి ద్వారా తీర్మానించిరి. ఇచట పశోపాధ్యాయునిచే సరిపోవడం లేదని మరియొక ఉపాధ్యాయుని కోరబడినది. బడిభవనము కొరకు శ్రీ చిన్నారెడ్డి ప్రజలను ప్రోత్సాహపరిచి అప్పుడే -1000- వేయిరూపాయలు చందాచేసిరి. తెలంగాణా ఫండ్ నుండి డబ్బు ఇప్పించుటకు యిమ్మగల్ బ్లాకుతో కోరబడినది.

తర్వాత శ్రీ నర్సాగౌడు ప్ర.ఉ. కృతజ్ఞతలు తెల్పిరి. ఇంతటితో కార్యక్రమము సమాప్తి అయినది.

అచ్చంపేట

మహబూబ్‌నగర్ జిల్లా అచ్చంపేటలో ఉదయం ప్రభాత ఫేరీ స్థానికజిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల జూనియర్ బేసిక్ ప్రాథమిక పాఠశాల మరియు బాలికల ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులచే జరుపబడింది.

తహశీల్ ఆఫీస్ వద్ద శ్రీ ఎ. వీరరాఘవస్వామి -తహశీల్‌దారు-పతాకావిష్కరణ చేసి రిపబ్లిక్‌దిన ప్రాముఖ్యాన్ని ప్రస్తుత క్లిష్టపరిస్థితులదృష్ట్యా ప్రజల కర్తవ్యమును గురించి మాట్లాడారు. అతర్వాత హైస్కూలు వద్ద శ్రీ మల్లయ్యశర్మ -ప్రధానోపాధ్యాయులు- గ్రామ పంచాయతి కార్యాలయంపై శ్రీ కె. రామలింగయ్య -సర్పంచ్- పంచాయతి సమితి కార్యాలయముపై శ్రీ యం.గోపాల్ రెడ్డి -సమితి అధ్యక్షులు- ఇంకా ఇతర ప్రభుత్వకార్యాలయములపై పట్టణములోని భవనాలపై త్రివర్ణ పతాకాలు ఆవిష్కరించారు.

హన్మన్ పేట

రాజేంద్రనగర్ జిల్లాలోని హన్మన్ పేట ప్రాథమిక పాఠశాలలో రిపబ్లిక్ దినోత్సవ సందర్భమున గ్రామపౌరులు ప్రముఖులు ఉపాధ్యాయులు కలిసి గ్రామ వీధులదు ప్రభాతఫేరి జరిపిరి. పాఠశాలముందు రుంజాపందనము శ్రీ (మాజీసర్పంచ్) చే పతాకావిష్కరణము చేయించబడెను పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ ఎస్. వెంకట రమణయ్య ఉపన్యసించిరి. శ్రీ టి. లక్ష్మీనారాయణ (సర్పంచ్) అధ్యక్షత వహించిరి. శ్రీ మక్కల మైసయ్యచే బాలల చేతా చిత్రపస్తు ప్రదర్శన జరిగింది. పారంభోత్సవము జరుపబడెను. రిపబ్లిక్ విషయము గురించి శ్రీ డి. నర్సిలు, శ్రీ శ్రీనివాసులు, శ్రీ ఎస్. బంగారయ్య ఉపన్యసించారు.

శ్రీ చుక్కనర్సి హన్మంతుగారు ఈ సందర్భములో రెండు దేశ నాయకుల పటములు పాఠశాలకుబహూకరించిరి.

కొండాపూర్

కొండాపూర్ గ్రామ పాఠశాలలో రిపబ్లిక్ దినోత్సవము వైభవముగా జరుపబడింది. ఉదయము ప్రభాత్ ఫేరి పతాకారోహణము జరుపబడినది. శ్రీ షేక్ అమర్ పటేల్ (ఉపసర్పంచ్) అధ్యక్షతన సభ జరుపబడినది. శ్రీ ఎస్. కృష్ణమూర్తి ప్రధానోపాధ్యాయులు నేటి పరిస్థితులను వివరించి విద్యావిధానము సవివరముగా తెలిపిరి. పంచాయతి కమిటి తరపున బాల బాలికలకు మిఠాయి పంచబడింది.

గద్వాల

ఈ సంవత్సరము భారతదేశ రిపబ్లిక్ దినోత్సవాలు గద్వాలలో అయ ప్రథముగా జరిగినవి. స్థానికములోని అన్ని పాఠశాలల బాల బాలికలు ప్రభాత్ ఫేరీలో పాల్గొన్నారు. గద్వాల మండల కాంగ్రెసు కార్యాలయము మీద కమిటీ అధ్యక్షులు త్రివర్ణపతాకారోహణ చేసినారు. వివిధ ప్రభుత్వ కార్యాలయాలమీద జాతీయ కార్యాలయాల మీద అయాశాఖల అధికారులు పతాకారోహణలు చేసినారు. గద్వాల మునిసిపల్ కార్యాలయముపై మునిసిపల్ వైస్ చైర్మన్ శ్రీ గట్టు నర్సింహయ్య పతాకారోహణ చేసినారు, మునిసిపల్ కార్యాలయములో అతిథులకు తేనేటి విందు జరిగినది. గద్వాల బహిరంగ మైదానములో మండల కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు శ్రీ గట్టు నర్సింహయ్య త్రివర్ణ పతాకము వందనము చేశారు.

కొంగర కలాన్

జిల్లాపరిషత్తు మాధ్యమిక పాఠశాల కొంగరకలాన్‌లో ఉదయము ప్రభాత ఫేరి జరిగినది. శ్రీ కె.జంగయ్య -సర్పంచ్- పాఠశాల ఆవరణములో జాతీయ పతాకము ఎగురవేసిరి. శ్రీ చంద్రశేఖరశర్మ ప్రారంభోపన్యాసం నిచ్చిరి. రాత్రి సాంస్కృతిక కార్యక్రమములు జరిగినవి.

చేవెళ్ళ

చేవెళ్ళ పాఠశాలలో రిపబ్లిక్ దినోత్సవము వైభవముగా జరుపబడింది. ఉదయమున ప్రభాత ఫేరి పతాకారోహణము జరుపబడి శ్రీ నివాసరావు పట్వారి అధ్యక్షతన బహిరంగ సభ జరుపబడినది. శ్రీ విశ్వనాథ, సహాయోపాధ్యాయుడు, శ్రీ వారసింహారెడ్డి ప్రసంగించారు. గ్రామ సర్పంచ్ శ్రీ చిన్నారెడ్డి విద్యార్థులకు పుస్తకములు, పలకలు, మిఠాయిలు పంచాయతీకమిటీ తరపున పంచారు

సర్దారునగరు

జిల్లా పరిషత్ మాధ్యమిక పాఠశాల సర్దారు నగరునందు జనవరి 26వ తేదీన ప్రజాస్వామ్య దినోత్సవము జరుపబడెను. కార్యక్రమము 'ప్రభాత్ ఫేరీ'తో ప్రారంభమైంది. శ్రీ కె. పరశురాం ప్రధానోపాధ్యాయులు పతాకావిష్కరణ గావించి ప్రజాస్వామ్య దినోత్సవ ప్రాధాన్యతను, భారతీయపౌరుల హక్కులు-విధులను వివరించిరి. తదనంతరం శ్రీ కరకలింగము జాతీయ పురోభివృద్ధిని గూర్చి మాట్లాడిరి. శ్రీ జి. వెంకటయ్య ఉచిత మధ్యాహ్న భోజనమునకు ప్రారంభోత్సవము జరిపిరి. సాయంత్రము ఆటపోటీలు, బహిరంగ సభ జరుపబడెను.

ములకలపల్లి

ఖమ్మం జిల్లా ములకలపల్లిలో రిపబ్లిక్ దినోత్సవ సందర్భముగా 24వ తేదీ నుండి 26వ తేదీవరకు సాంస్కృతిక కార్యక్రమాలను గ్రామ సహాయక శిక్షణశిబిరమును ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ అధ్యక్షులు శ్రీ జలగం వెంగళరావు (ఎం. ఎల్. ఏ.) ప్రారంభించారు.

సమావేశమునకు ములకలపల్లి పంచాయతీసమితి అధ్యక్షులు శ్రీ గోళ్ళ వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు.

శ్రీ కిన్నెరి సరవయ్య సహాయక శిక్షణ శిబిరమునందు ఉపన్యసిస్తూ గ్రామాభివృద్ధి కావాలంటే రైతులు సమూహికంగా తగు శ్రద్ధ వహించవలెనని ఉద్బోధించారు. పార్లమెంటు సభ్యులు శ్రీ గోటపున్నయ్య, శ్రీ మతి టి. లక్ష్మీశాంతమ్మ కూడా ప్రసంగించారు.

అశ్వారావుపేట సమితి అధ్యక్షులు శ్రీ కె. వెంకటరామారావు ఆటల పోటీలు ప్రారంభించారు.

శ్యాసంపల్లి

పాఠశాల విద్యార్థులచే ప్రభాత్ ఫేరీజరిగి గ్రామ పంచాయతి కార్యాలయము ఎదుట శ్రీ లింగారెడ్డి సర్పంచ్ పతాకావిష్కరణ కావించాడు. శ్రీ డి. నారాయణ ప్రధానోపాధ్యాయులు పతాకం యెగురవేశారు.

పిల్లలకు మిఠాయి పంపకము మరియు మధ్యాహ్న భోజనము ఏర్పాటుచేయబడెను.

ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు పంచబడెను.

శ్రీ యం. రాములు [స. ఉ.] కృతజ్ఞతాభి వందనముతో ఆ నాటి కార్యక్రమము ముగిసినది.

చెర్లపటేల్ గూడా

18 వ రిపబ్లిక్ దినోత్సవ సందర్భమున చెర్లపటేల్ గూడా బాలబాలికలు పట్నం ప్రాథమికపాఠశాల విద్యార్థులు, గ్రామస్థులు ప్రభాతఫేరీ జరిపారు గ్రామపంచాయితీ అధ్యక్షులు శ్రీ కె. నర్సి వారెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. విద్యార్థులకు శ్రీ మతి రాజుచ ద్రమ్ము మిఠాయి పంచారు.

మధ్యాహ్నము విద్యార్థులకు ఆటపోటీలు పెట్టబడినవి. శ్రీ టి. రాధాకృష్ణమూర్తి పాఠశాలా విద్యాశాఖాధికారి- అధ్యక్షతనసభ జరిగింది. శ్రీ కె. నరసి వారెడ్డి, శ్రీ వి. రామచంద్రారెడ్డి, శ్రీ కె. భూపాల్ రెడ్డి ప్రసంగించారు.

కార్పొరేటర్లు పార్టీ విభేదాలు విస్మరించాలి

ప్రధాని ఉద్బోధ:

నగరాభివృద్ధియే వారి ముఖ్యధ్యేయంగా ఉండాలని సలహా

త్రివేండ్రం, ఫిబ్రవరి 1

పురపాలక సంఘ వారు తమ కర్తవ్య నిర్వహణలో ముఖ్యులకు, రాజకీయాలకు ఏమాత్రం అస్కారం యివ్వకూడదని ప్రధాని నేడు ఉద్బోధించారు.

త్రివేండం పురపాలకసంఘ వారు తమ గౌరవార్థం ఏర్పాటు చేసిన పౌరసన్మాన సభలో శ్రీ లాల్ బహద్దుర్ శాస్త్రి ఈ విషయం పేర్కొన్నారు.

ఎన్నికలు పార్టీ ప్రాతిపదికపై జరిగినప్పటికీ ఒకసారి కార్పొరేషన్‌లో ప్రవేశించిన తమ పని సభ్యులంతా తమ పార్టీ విభేదాలు గురించి, నగరాభివృద్ధి కృషి చేయాలనీ, అందుకు భిన్నంగా ఏ చర్యలకు పాల్పడకూడదని శ్రీ శాస్త్రి ఉద్బోధించారు.

వైద్యకళాశాల హాస్టలు దీనోత్సవాలు

హైదరాబాదు, ఫిబ్రవరి 1

ఉస్మానియా వైద్యకళాశాల హాస్టల్ దినోత్సవాలు రాష్ట్రప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. సత్యనారాయణరాజు అధ్యక్షతన జనవరి 29 నజరిగాయి. విందుభోజనాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, బహుమతి ప్రదానాలు జరిగాయి. హాస్టల్ వార్డెన్ డా॥ వై. సుబ్రహ్మణ్యం, హాస్టల్ కార్యదర్శులు కుమారి సుగుణ, వై. ప్రభాకర్‌లు స్వాగతమిచ్చారు.

.....

ఎర్నాకులంలో శ్రీ రామరాజ్, శ్రీ లాల్ బహద్దురుశాస్త్రి

ఎర్నాకులం, ఫిబ్రవరి 1

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కె. రామరాజ్ నేడిక్కడ విలేఖరులతో ముచ్చటిస్తూ కేరళ ఎన్నికలకై కాంగ్రెసు అభ్యర్థుల జాబితా రేపు చెల్లించబడుతుందన్నారు మార్చి నెలలో ఈ ఎన్నికలు జరుగుతాయి.

నేడు భారత ప్రధాని శ్రీ లాల్ బహద్దుర్ శాస్త్రి కూడా ఎర్నాకులం వచ్చారు. వివిధ కార్యక్రమాలలో పాల్గొని ఆయన ఈరాత్రే కాలికట్ కు రైలులో వెళ్ళారు.

ఏర్‌మన్ రిక్రూట్‌మెంట్

ఇండియన్ ఏర్ ఫోర్స్‌లో రిక్రూట్‌మెంటు గలదు. జాలిలో ప్రవేశించిన తేదీకి 17 నుండి 20 సం॥ లోపు వయస్సువుండాలి విద్యాయోగ్యతలు మెట్రిక్యులేషన్ లేక సమానమైన పరీక్ష. సాంకేతిక వృత్తులకు సైన్సు, గణితము తప్పక చదివి యుండవలెను. శరీరదార

లేఖావళి

ఎంప్లాయ్‌మెంటు ఆఫీస్ అధికారుల విచిత్ర వైఖరి

అయ్యా!

ఉద్యోగం కొరకు ఎంప్లాయిమెంటు కార్యాలయంలో పేరు నమోదు చేసుకున్న అభ్యర్థులు ఇటీవల ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్‌వారు ప్రవేశపెట్టిన కొత్త పద్ధతివల్ల చాలా యిబ్బందులకు గురి కావలసి వస్తున్నది. యింతకు ముందు, ఖాళీలకు ఇంటర్వ్యూకు వెళ్ళవలసి వచ్చినప్పుడు అభ్యర్థులకు పోస్టు ద్వారా తెలుపడం ఆచారంగా ఉండేది. కానీ, యిప్పుడు ఇందుకు భిన్నంగా పేరు నమోదు చేసినవారు ప్రతినిత్యం ఎంప్లాయ్‌మెంట్ కార్యాలయానికి వచ్చి అవకాశాలు ఏమైనా ఉన్నవేమో దర్శాప్తు జరపాలనీ, పోస్టు ద్వారా అవకాశం ఉన్నప్పుడే తెలియజేయడం సాధ్యపడిదని అధికార్లు పేర్కొంటున్నారు.

ఉద్యోగమేమీలేక ఉద్యోగం సంపాదించుకొనేందుకు అవస్థ పడుతున్న అభ్యర్థులు దూరప్రాంతాలను డిప్రతినిత్యం ఎంప్లాయ్‌మెంట్ కార్యాలయానికి రావడం యెంత కష్టమో అధికారులు ఊహించలేపోవడం శోచనీయం అయినప్పటికీ, గతపదిహేను రోజులుగా ఎంప్లాయ్‌మెంట్ ఆఫీసు చుట్టూ తిరిగినేను విసిగి వేశారాను. కానీ ఫలితం మాత్రం యేమీ కనిపించలేదు.

ఉద్యోగం లేని సమయంలో ఈఅధికధరల రోజులలో పొట్టపోసుకునేందుకు పరోజుకారోజు ఏదో పని కాలక్షేపంగా వెతుక్కొనవలసి యుంటుంది. అందువలన నిరుద్యోగులను నానాయిక్కట్లకుగురిచేసి, ఎంప్లాయ్‌మెంటు అధికారులు తమ యిష్టం వచ్చినవారికి అవకాశం కల్పించేందుకు వీలుకల యీ పద్ధతికి స్వస్తి చెప్పేందుకు ఉన్నతాధికారులు తగు చర్యలు గైకొనగలరని విజ్ఞప్తి చేస్తున్నాను.

ఇట్లు;

ఆర్. శె. మూర్తి

ముషీరాబాద్, హైదరాబాద్.

నగరంలో బస్సు ప్రయాణీకుల ఇబ్బందులు

అయ్యా!

నగరంలో బాహాటికి పెరుగుతున్న జనాభావల్ల యే బస్సు మార్గములో చూచినా ప్రయాణీకుల సంఖ్య కూడా పెరుగుతున్నది కాని ప్రయాణీకుల సంఖ్య పెరుగుతున్నట్లుగా వారిని వారివారి గమ్యస్థానములకు చేర్చుటకు బస్సుల సంఖ్య మాత్రము పెరుగుట లేదు. ఈ విషయాన్ని గూర్చి ఎందరో ఆయా రూట్లలో కలిగేయిబ్బందులను గురించి, వాటి నివారణకు తీసుకోవలసిన చర్యలను గురించి ఆర్. టి. సి వారికి విజ్ఞప్తులు చేయడము జరుగుచున్నది. కాని ఆ విజ్ఞప్తులకు ఫలితముమాత్రముగ తృప్తికరముగా లేదు

ప్రస్తుతము చిక్కడపల్లి [ఇండస్ట్రియల్ ప్రాంతం] నుంచి సరోజినీదేవి ఆస్పత్రివరకు కొంతకాలంనుండి బస్సులను నడుపుతున్నారు. అబస్సు అక్కడ నుండి యబిడ్డేగుటవల్ల కేవలం అక్కడి వారికే ప్రయోజనము కలుగుచున్నది. కాని నిజంగా ఇండస్ట్రియల్ ప్రాంతం అనగా చార్‌మినార్ సిగరెట్ ఫ్యాక్టరీ మరియు దాని వెనుక ప్రాంతమయిన జమిస్తాన్‌పూర్, రామ్‌నగర్ ప్రాంత ప్రజలకుమాత్రము ఏమాత్రముపయోజనము కలుగుట లేదు. కాబట్టి ప్రస్తుతము బస్సులు నడుతున్న స్థలమునుంచి కాక చార్‌మినార్ ఫ్యాక్టరీ చివరనుంచి ఆ బస్సు బయలేరే ఏర్పాటు చేయడం వల్ల ఫ్యాక్టరీలో పనిచేసే వారికీ, అటు జమిస్తాన్‌పూర్, రామ్‌నగర్ ప్రాంతవారికీ యెక్కువ సౌకర్యం కలుగగలదు. మరియు బషీర్‌బాగ్ ప్రాంతములో ఎల్. ఐ. సి; హైదరాబాద్ గోల్డు ఆఫీసు, నిజాంకాలేజి, గాంధీ మెడికల్ కాలేజి, జాగీర్ అడ్మినిస్ట్రేషన్, సమీపమునే స్టేట్ బ్యాంకు లాంటి ముఖ్య ఆఫీసులు ఉండటంవల్ల కూడా కేవలం యిక్కడ నుండి వెళ్ళేవారు యెక్కువ సంఖ్యలో ఉంటున్నారు. అందువల్ల ఉదయము ఆఫీసు సమయాల్లో ప్రస్తుతం ఉన్న బస్సు కాక అదనముగా మరో బస్సు కనీసం బషీర్‌బాగ్‌వరకు నడుపవలసియున్నది.

ఈ పై విషయాలను ఆర్. టి. సి. అధికారులు సానుభూతితో పరిశీలించి ప్రయాణీకుల యిబ్బందుల నివారణకు త్వరలో ఉద్యుక్తులౌతారని నమ్ముచున్నాను.

ఇట్లు;

జమిస్తాన్‌పూర్ పి. దత్తాత్రేయరావు

హైదరాబాద్

శ్రీ నాచారి

పై చిత్రంలోని దృశ్యం శ్రీనాచారి-నాచారముగుట్ట- శ్రీలక్ష్మీనృసింహస్వామివారి దేవస్థానము. ఈ దేవస్థానమునకు శ్వేతాద్రిఅనే నామాంతరము కలదు. నూటయెనిమిది తిరువతులలో చేరిన శ్రీ శ్వేతాద్రి కిది ప్రతిరూపం. ఇది ఆంధ్రప్రదేశ్ రాజధాని హైదరాబాదు నగరమునకు ఈశాన్య దిగ్భాగమున సుమారు ముప్పైయైదు మైళ్ళ దూరాన మెదకు జిల్లా - గజవెల్లి తాలూకాకు చెందిన తూపురాన్ అను బస్తీ గ్రామమునకు నాలుగు మైళ్ళ దూరమునగల నాచవరమను గ్రామమునకు సమీపమున ప్రవహించు వీరువాహినియను నదియొడ్డునగల యొక గుట్ట. ఈగుట్టకు చెందిన గుహలో శ్రీ లక్ష్మీ నృసింహస్వామి వారు వేంచేసియున్నారు. దానాదీనా దేవస్థానమునకు నాచారము గుట్టయని పేరువచ్చినది. సనాతన కాలమున నెన్నడో శ్రీ స్వామివారిందు వెలసి అర్చారూపమున భక్తుల నాకర్షించుచు వారి యభీష్టముల నెరవేర్చుచున్నారని స్థలపురాణములనుబట్టి తెలుస్తున్నది. తన్నుగొలువవచ్చుభక్తుల కష్టములను దూరముజేసి సమస్త ఐశ్వర్యాయురారోగ్యముల నొసంగుచున్నారు. శీఘ్రఫలప్రదులై స్వీయమహిమలచే వందలకొలది జనుల నాకర్షించుచున్నారు. శ్రీనాచారముగుట్ట దేవస్థానమునకుచేరుమార్గము-హైదరాబాదుబస్సు డిపో నుండి ఉ॥ 7గం. 10గం. మధ్యాహ్నం 1 గం. సాయంత్రము 4 గంటలకు జిల్లా మెదకు-నిజామాబాదులకు వెళ్ళు బస్సులలో ప్రయాణించవలెను. పోతరాజుపల్లి లేక తూపురాన్ అను గ్రామములవద్ద బస్సు దిగి యావాపురము మార్గముగా దేవస్థానము చేరవచ్చును. పోతరాజుపల్లి యను గ్రామము ప్రక్కమండియే దేవస్థానమునకు చేరుటకు మంచి బాటకూడా సిద్ధమగుచున్నది. భక్తులు అవసరానుకూలముగా నివసించుటకు ఈ క్షేత్రమున ధర్మసత్రములు కలవు. శ్రీవారికి ప్రతిదినము త్రికాలములందు పూజా నైవేద్యములు జరిగి తీర్థప్రసాదములు వినియోగింపబడుతున్నాయి. ఈ దేవస్థానమునకు ధర్మకర్తలు శ్రీశ్రీ పెరుంబుదూరి శ్రీనివాసాచార్యులు భాగస్వాములు, శ్రీశ్రీ మత్తిరుల గొబ్బూరి -వేలూరి- నరసింహాచార్యులు. ప్రతిసంవత్సరము ఫాల్గుణ బహుళతిథి మొదలుకొని తొమ్మిదిరోజులు బ్రహ్మోత్సవములు జరుగుతాయి.

ఆర్థర్ బాటంలేతో స్వర్ణ సింగ్ చర్చలు

లండన్, ఫిబ్ర 1

సర్ విన్‌స్టన్ చర్చిల్ అంత్యక్రియలకు భారత ప్రభుత్వ ప్రతినిధిగా హాజరు కావడానికి ఇక్కడికి వచ్చిన భారత విదేశాంగ మంత్రి సర్దార్ స్వర్ణ సింగ్ బ్రిటిష్ కామన్వెల్తువ్యవహారాల కార్యదర్శి ఆర్థర్ బాటంలేతో ఉభయ దేశాల వ్యవహారాలను గురించి సుదీర్ఘముగా చర్చలు జరిపారు.

సర్దార్ స్వర్ణసింగ్ లండన్‌లో మూడు దినాల మకాం చేశారు.

ఈ చర్చల్లో ఇండియా-పాకిస్తాన్ సంబంధాలు,ఆగ్నేయాశియాలోప్రస్తుత పరిస్థితి, ఇండోనీషియా - మలేషియా వివాదం ఇతర అంశాలు ప్రస్తావనకు వచ్చినట్లు సర్దార్ స్వర్ణసింగ్ విలేఖరులతో అన్నారు.

త్వరలో తాను కొన్ని ఆగ్నేయాశియా రాజ్యాల పర్యటనకు కూడా వెళ్తున్నట్లు స్వర్ణసింగ్ నిన్న ఇక్కడ వెల్లడించారు.

కాంగ్రెస్‌లో యు.డి.ఎఫ్. విలీనానికి కామరాజ్ ఆమోదం

హైదరాబాద్, ఫిబ్ర 1

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలోని యునైటెడ్ డెమోక్రాటిక్ ఫ్రంట్ కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీలో విలీనం కావడానికి కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్ అంగీకరించారు. అసెంబ్లీలో యు.డి.ఎఫ్. సభ్యులు 81 మంది వున్నారు. కౌన్సిల్‌లో ఒకరు, రాజ్యసభలో ఒకరు వున్నారు.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు విలేఖరులతో మాట్లాడుతూ, అసెంబ్లీలోని 81 మంది సభ్యుల్లోను 18 మందిని మాత్రమే ఇప్పుడు పూర్తి సభ్యులుగా పరిగణిస్తున్నామనీ, వీరు వచ్చేఅసెంబ్లీ సమావేశంలో కాంగ్రెస్ సభ్యులతోపాటు కూర్చొనగలరని అన్నారు. మిగిలిన 15 మందిని ఆసోసియేట్ సభ్యులుగా చేర్చుకొంటారు.

రాజ్యసభ, కౌన్సిల్ సభ్యులను పూర్తి సభ్యులుగా చేర్చుకొంటారు.

ప్రస్తుతం అసెంబ్లీలోని 801 మంది సభ్యులలోను 177 మంది కాంగ్రెస్ సభ్యులు. క్రొత్తగా 18 మంది చేరడముతో యీ పార్టీ సంఖ్య 1908 పెరుగుతుంది-

కార్పొరేషన్ సమావేశంలో ప్రతిపక్ష సభ్యులవాకౌట్

హైదరాబాదు, ఫిబ్ర 1

నేడు ముషీరాబాద్ కార్పొరేషనులో బడ్జెటుపై జరిగిన ముగింపు చర్చా సమావేశములో ప్రతిపక్షసభ్యులు సంయుక్త సోషలిస్టుపార్టీ నాయకుడు శ్రీ దేవేందరుగౌడ్ స్వామి అధ్యక్షత వాకౌట్ చేశారు.

డిప్యూటిమేయరు శ్రీ వై. వెంకయ్య నేటి సమావేశానికి అధ్యక్షత వహించారు. స్థాయీ సంఘాధ్యక్షుడు శ్రీ రామరావుడోకే సమర్పించిన ఈ బడ్జెటు ప్రతిపాదనలపై జరిగిన చర్చలకు కమిషనరు శ్రీ అజిత్ సింగు, స్థాయీసంఘాధ్యక్షుడు శ్రీ రామరావుడోకెం సమాధానాలు సభవారు వినకుండా సమావేశము వాయిదావేయబడకూడదని, గైరుహాజరయినసభ్యుల సౌలభ్యముకొరకు ఒకగంటయినా చర్చ జరుగకుండా సమావేశము వాయిదా వేయబడడము పౌరులధనాన్ని దుర్వినియోగ పరచినట్లవుతుందని శ్రీ గోస్వామి ఆక్షేపణతెలియచేశారు.

నేటి సమావేశానికి కమిషనరు స్థాయీసంఘాధ్యక్షుడు హాజరుకాలేదు శ్రీ గోస్వామి తన అభ్యంతరములో కమిషనరు సెలవులోవుండి రాలేకపోయిన పక్షములో, అడిషనల్ కమిషనరు గాని, డిప్యూటీకమిషనరుగాని చర్చకు సమాధానమిచ్చియుండవలెనని వాదించారు.

సభ్యులు గైరుహాజరయినపుడు వారి ప్రతిపాదించిన తీర్మానాలు వాయిదా వేయబడుతున్నపుడు అదేవిధంగా చర్చకు సమాధానాలు కూడ వాయిదా వేయబడవచ్చునని, ఈసారి సభసమావేశమయినప్పుడు బడ్జెటుపై అయిటమువారీగా చర్చ జరుపబడగలదని ఖచ్చితమయిన హామీమీదనే సభ వాయిదావేయబడవలెనని, కమీషనరు గాని, స్థాయీ సంఘాధ్యక్షుడుగాని సమాధానాలివ్వడానికి అనుమతించబడకూడదని శ్రీ గోస్వామి చెప్పారు.

ఈ వాయిదా విషయమై సభ నిర్ణయించి, వేరొక తేదీని నిశ్చయించాలని డిప్యూటీమేయరు సూచించారు. వెంటనే శ్రీ గోస్వామి ఫిబ్రవరి 20 వ తేదీని సూచించారు. శ్రీ యాదవరావు ఫిబ్రవరి 20 తేదీలోగా బడ్జెటు స్థిరీకరింపబడాలి గావున ఫిబ్రవరి 6 వ తేదీన సమావేశముజరుపబడాలని అన్నారు. కాంగ్రెసు మునిసిపల్ పార్టీ డిప్యూటీనాయకుడు శ్రీ సయ్యదురహమత్‌అలీ ఫిబ్రవరి 9 వ తేదీని సూచించారు. దీనిపై వాదోపవాదాలు చెలరేగాయి. ఈ విషయములో సభ నిర్ణయాన్ని గైకొనాలని డిప్యూటిమేయరు ప్రకటించగా, ప్రతిపక్ష సభ్యులందరూ వాకౌటుచేశారు.

సభ మరునటి సమావేశము ఫిబ్రవరి 9 వ జరుగగలదని డిప్యూటి మేయరు ప్రకటించారు.

ఢిల్లీలో కాశ్మీరు హోంమంత్రి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1

కాశ్మీర్ హోంమంత్రి డి. పి. ధార్ నేడు కేంద్ర హోంమంత్రి శ్రీ యల్. న.చౌను కలిశారు. వీరు కాశ్మీర్ రాష్ట్ర రాజకీయ పరిస్థితిని చర్చించారని తలచబడుతున్నది. శ్రీ ధార్ నేడు యస్. కె. పాటిల్, ఎం. సి. చాగ్లా, మరుభాయిషా తదితర మంత్రుల గూడా కలిశారు, రేపు ధార్ జమ్మూ వెళ్లుతున్నారు.

గుండెజబ్బు కలవారు కారు నడపరాదా?

బాన్, ఫిబ్రవరి 1

మోటారు కారు తోలడంలో భరితానికి రకరకాల వత్తిడి వుంటుంది. గుండె కొట్టుకొనడంలో రక్తపు పోటులో మార్పు వస్తుంది. ఈ విషయాలను పశ్చిమ జర్మనీ విశ్వవిద్యాలయసంస్థలు క్రొత్త పరిశోధనా పద్ధతుల ద్వారా పరీక్షించి. గుండె జబ్బులు కలవారు కార్లు తోలరాదనే నిర్ణయాన్ని ధృవీకరించినవి.

గుండె జబ్బుకలవారు మోటారు కార్లు తోలవచ్చా లేదా అనే సమస్యను పశ్చిమ జర్మనీకి చెందిన మూడు శాస్త్రీయ పరిశోధనా సంస్థలు, గత కొన్ని నెలలుగా దేనికది స్వతంత్రంగా పరిశోధనలు కొనసాగించినవి. మోటారు కార్ల ప్రమాదాల సంఖ్య పెరిగిపోవడం డ్రయివరు కారుతోలుతూవుండగా గుండెపోటు వచ్చినందున ఈ ప్రమాదాలు సంభవిస్తున్నాయని డాక్టర్లు భావిస్తూ వచ్చిన ఫలితముగా ఇది తక్షణ పరిశీలనాంశమైంది.

కారు తోలడంలో వత్తిడి ఎంతగా వుంటుందీ తెలుసుకొనడానికి బాన్ విశ్వవిద్యాలయ అనుసంధి ఆచార్యుడు ప్రొఫెసర్, హాఫ్‌మన్ కొత్త పరిశోధనా పద్ధతిని కనుగొన్నాడు. ఆయన వద్ద గుండెజబ్బుకల డ్రయివర్లు, ఆరోగ్యవంతులైన డ్రయివర్లు వుండేవారు. వారు మోటార్లు నడిపేవారు. ఈ కార్లలో వారి గుండెదడ, రక్తపు పోటు పరిమాణాలను తెలిపే యంత్రములు వుండేవి. వాటి నుంచి పూర్తి సమాచారం అనుసంధి లోని ప్రత్యేక పరికరాలకు వైర్‌లెస్ ద్వారాచేరేది. అదికాక ఈ డ్రయివర్ల వెంట ప్రయాణముచేసే డాక్టర్లు కూడా కారుచేగం రోడ్ల మీద పరిస్థితిని ఆ యంత్రము ద్వారానే వివరిస్తూ వుంటారు,

ఇలాచేసిన పరిశోధన ఫలితంగా నగరాల రద్దీలో నాడి కొట్టుకొనడము అనేది ఆరోగ్యవంతులకు, గుండెజబ్బు కలవారికి కూడా తగినంతగా హెచ్చుతుందని తెలియవచ్చింది. పరీక్షిస్తున్న డ్రయివర్లకు రక్తపుపోటు కూడా హెచ్చింది. అయితే గుండెజబ్బు కలవారిలో అది ఎక్కువగావుంది. అందులోను గుండెల నాళాలకుసంబంధించిన జబ్బు కలవారిలో మరీ అధికము ఇలాంటి వారు కారు నడపడంలోవున్న వత్తిడికి తట్టుకొనలేరని తేలింది.

రూర్‌లో ఎస్సెన్‌లో పుట్టగుమలు రవాణాల భద్రత సంఘం, మ్యూనిక్ విశ్వవిద్యాలయంలోని వైద్య సంస్థ కూడా ఈ సమస్యనే స్వతంత్రముగా పరిశోధించాయి వీటిలోనిసాగించిన పరిశోధనలు కూడా కారు నడుపుతుండగా గుండెపోటు రావడం కారణం అంతకు పూర్వమే గుండె జబ్బు అవ్యక్తికి వుండడమే అన్న సారాంశాన్ని తేల్చాయి. ఇందుకుగాను ఎస్సెన్‌లో 100 మందిని మ్యూనిక్‌లో 200 మందిని రవాణా ప్రమాదాలలో మరణించగా వీరు పరీక్షించారు ——

టోక్యో, ఫిబ్రవరి 1

ఇండియాలో కొచ్చిన్‌లో నిర్మించదలచిన రెండవ నౌకా కేంద్రం విషయంలో భారత ప్రభుత్వంతో కుదిరిన ఒప్పందంపై సంతకాలు చేయడానికి మిట్సుబిషి భారీపరిశ్రమల ఎగ్జిక్యూటివ్ డైరెక్టరు ఇట్సుహోయట్సుషిట నేడు ఇక్కడినుండి న్యూఢిల్లీకి బయలు దేరివచ్చారు.

ఈ రోజే ఒప్పందంపై ఢిల్లీలో సంతకాలు జరిగాయి.

నౌకాకేంద్రం నిర్మాణానికి సంబంధించిన మరో కంట్రాక్టుపై తరువాత సంతకాలు జరుగుతాయి. ఫిబ్రవరి 5వ తేదీన ఈ నౌకా కేంద్రానికి శంకుస్థాపన చేస్తారు.

సాయంత్రం ఆర్. ఎం. ఎస్. కళాకేంద్రము వారిచే ఏర్పాటు చేయబడిన సాంస్కృతిక కార్యక్రమమునకు హైదరాబాదు ఆర్.ఎం.ఎస్.ఆడ్. డివిజను సీనియరు సూపరింటెండెంటు శ్రీ వి. ప్రభు అధ్యక్షత వహించిరి. కళాకేంద్రపు సభ్యులుప్రదర్శించిన కొర్రపాటి గంగాధరరావుగారి "విధివశం", నాటిక అనంతరం శ్రీ ప్రభు లలిత సంగీతపు పోటీ విశేషంకు బహుమతి ప్రధానము గావించారు.

సెంట్రల్ రైల్వే టెండర్ నోటీసు

దిగువ నుదాహరించిన పనికి 10-2-1965 మధ్యాహ్నం 18-00 గం॥ వరకు నిర్ణీతఫారములలో టెండర్లు కోరబడుచున్నవి.

పనియొక్క అంచనా విలువ రు.	చెల్లించవలసిన డిపాజిట్ సెక్యూరిటీ డిపాజిట్ రు.	ధరావతు పైకం రు.
లాలాగూడ వర్క్‌షాప్స్: మెషీన్ షాపునకు 187'-6" విస్తరీకరణ ప్రతిపాదన. 1,26,000/-	630/-	2,520/-

పని ప్రారంభించుటకు ఉత్తర్వులు పొందిన తేదీనుండి 4 మాసముల లోపున పని పూర్తిచేయవలెను. ఇతర వివరములు టెండర్ ఫారములు ఖరీదు రు. 2/- చెల్లించి డివిజనల్ సూపరింటెండెంట్ (ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ "కన్‌స్ట్రక్షన్"), సెంట్రల్ రైల్వే సికింద్రాబాద్ నుండి పొందవచ్చును.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్

టెండర్ నోటీసు

కార్పొరేషన్ యొక్క హైదరాబాద్ ముషీరాబాద్ స్టోర్స్‌లో లభించు ఉపయోగించబడిన ఇంజన్ ఆయిల్ కలిగియున్న 1086 పీపాలు మరియు విజయవాడ స్టోర్స్‌లో 290 పీపాలు "యథాస్థితి" పద్ధతిన అమ్ముకమునకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. ఖాళీ టెండర్ ఫారములు పర్చేస్ ఫీసర్ (జనరల్) ముషీరాబాద్ హైదరాబాద్ నుండి రు 5/- (ఐదు రూపాయలు) చెల్లించి పొందవచ్చును. టెండర్లు 2-2-65 నుండి 25-2-65 మధ్యన లభించును. పూర్తి చేసిన టెండర్లు 26-2-1965 సా॥ 14-30 గం. వరకు పై వారిచే స్వీకరించబడి అట్టివి అదేరోజు సా॥ 15-0 గం. తెరువబడును. టెండర్లు తెరచే సమయంలో టెండర్‌దార్లు లేక వారి ప్రతినిధులు హాజరుకావచ్చును.

వి. వి. రామారావు, ఐ. ఎ. యస్.

చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.

సెంట్రల్ రైల్వే

ప్రకటన

సికింద్రాబాద్ నుండి వాడీబందర్‌కు వాగన్‌లోడ్స్ "స్క్రాల్స్" మొదలగు వాటిలో డైరెక్ట్ స్విక్ ట్రాన్సిట్ సర్వీసు 5-2-1965 నుండి ప్రవేశపెట్టబడును. టూత్రెట్ ట్రాన్సిట్ సమయం బుకింగ్ రోజు మినహాయించి 4 రోజులు వుండును.

ఈ పథకం దిగువ నుదాహరించిన రవాణా అంశములకు వర్తించదు.

ఎ. ఆయిల్స్ ఇన్‌స్క్రాల్స్.

బి. ఆయిల్ వస్తువులు

సి. అపాయకరమైన.

డి. పేలుడు వస్తువులు.

ఇ. బరువైనవి పెద్ద సైజు కన్సయిన్‌మెంట్స్.

ఎఫ్. శ్రేష్ఠవర్ అవసరమైన కన్సయిన్‌మెంట్స్.

జి. సైడింగులనుండి, సైడింగులకు బుక్‌చేసిన కన్సయిన్‌మెంట్స్.

స్క్రాల్స్‌లో రవాణా గుడ్స్ మంగళవారములు, గురువారములు బుకింగ్‌కు అంగీకరించబడును.

వాగన్‌లోడ్ ట్రాఫిక్ రిజిస్ట్రేషన్ బుకింగ్‌రోజు కంటే ముందురోజువరకు బుక్‌చేయుటకు అంగీకరించబడును.

ఈ పథకంక్రింద బుక్‌చేయబడు మామూలు స్విక్ ట్రాన్సిట్ చార్జీ ప్రతి కన్సయిన్‌మెంటుకు 80 పైసలు

ఈ స్విక్ ట్రాన్సిట్‌సర్వీసు మొదలగు వాటికి సంబంధించిన ఇతర వివరములను సికింద్రాబాద్ స్టేషన్ సూపరింటెండెంట్ నుండి పొందవచ్చును.

హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

టెండర్ నోటీసు

హైద్రాబాద్ చాదర్‌ఘాట్‌లోని మున్సిపల్ కార్పొరేషన్ విక్టరీ ప్లేగ్రౌండ్ వాలీబాల్ కోర్టులో దిగువ పరికరముల సప్లయి ఏర్పాటుకు సీల్డుటెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు కమిషనర్‌కు అడ్రసుచేస్తూ దిగువ సంతకం చేసిన వారి కార్యాలయమునకు 8-2-1964 సా॥ 3-0 గం॥ వరకు అందజేయవలెను. అట్టివి అదేరోజు సా॥ 4-0 గం॥ తెరువబడును.

టెండర్లు పరిశుభ్రముగా అర్థమయ్యేట్లు వ్రాయవలెను. తక్కువ టెండర్ అంగీకరించుటకు మున్సిపల్ కమీషనర్ బద్ధుడుకాడు.

వరుస సంఖ్య	వివరములు	సం.	ధరావతు పైకం
1.	జి.ఇ.సి. మేక్ 500 వాల్ట్స్ ఫ్లడ్‌లైట్	10	టెండర్‌దారు ధరావతు పైకం క్రింద రు. 80/- డిపాజిట్ చేయవలెను.
2.	ఫ్లడ్‌లైట్స్‌కు 6"×8" 80 అడుగుల, పొడవు ఐరన్‌కర్డర్.	6	
3.	వాటర్‌ప్రూఫ్ వైర్ 7/20 విత్కో.	800 అడుగులు	
4	80 ఎ.పి.టి.పి.ఇ స్విచ్ ఎమ్.ఇ.ఎమ్.	1	
5.	80 ఎ. టిట్-టిట్‌లైట్ సర్క్యూట్స్, ఎమ్ ఇ. ఎమ్ తయారి.	6	

(సం) నయ్యద్ ఫరీదుద్దీన్ అలి

సిటిఇంజనీర్ ఎమ్ సి. హెచ్.

4-2-65 ఈద్ రోజున ఉ॥ 11-45 విడుదల

లైట్ అండ్ షేడ్ సమర్పించుచున్న:

జహాఁ ఆరా

(ఉస్మాన్ కలర్)

తా: పృథ్వీరాజ్, మాలాసిన్హా, భారతీభూషణ్, శశికళ, సుందర్, ఓంప్రకాశ్, మిస్ ముంతాజ్.

రచన, దర్శకత్వం: వినోద్‌కుమార్. సంగీతం: మదన్ మోహన్. సంభాషణలు: రాజేంద్రకృష్ణన్

రాయల్-హైదరాబాద్ మినర్వా-సికింద్రాబాద్

రాయల్ టాకీసులో మాత్రమే ఉ॥ 11-0 నుండి 1-0 గం. మధ్యన అడ్వాన్స్ బుకింగ్.

మరియు గుల్జార్ ఔరంగాబాద్ తీరంధాజ్ గుల్బర్గా చిత్రలేఖ బీదర్

—శ్రీ సినీ కార్పొరేషన్ రిలీజ్.

మనోహరమైన చిత్రీకరణతో సమర్పించబడిన అత్యంత సహజ కుటుంబ సమస్య చిత్రం.

శ్రీ వాణీ ఫిల్మ్స్ వారి: నాదీ ఆడజన్మే

నిర్మాత: ఎస్. వి. రంగారావు. దర్శకత్వం: ఎ. సి. త్రిలోక్‌చందర్ M A.

సంగీతం: ఆర్. సుదర్శనమ్.

తా: ఎస్. టి. రామారావు, సావిత్రి, జమున, ఎస్. వి రంగారావు, హరినాథ్, అల్లు రామలింగయ్య, భానుమతి, బాలసరస్వతి, రమణారెడ్డి, పెరుమాళ్లు.

కమల్-హైదరాబాద్ అంజలి-సికింద్రాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30 ఆటలు: 2-15, 6-00, 9-30

రెండు థియేటర్లలో ఉ॥ 10-00 నుండి మ॥ 12-00 గంటల మరియు ఆటల సమయములలో.

మరియు రామా-వరంగల్. నాగేశ్వర్-కొత్తగూడెం.

—మూవీస్ (ప్రైవేట్) లిమిటెడ్ రిలీజ్.

Edtied Printed and Published by N.Narotham Reddy M.A. for the Golkonda Publication Ltd, Golkonda Printing Press Hyderabd- (A. P)

అణ్వాయుధవ్యాప్తినిరోధానికి ప్రధాని పునర్విజ్ఞప్తి

త్రివేంద్రం, ఫిబ్రవరి 1

అణ్వాయుధ వ్యాప్తి నిరోధక చర్యలకు ప్రధాన మంత్రి శ్రీ లాల్ బహాదుర్ శాస్త్రి అమెరికా తదితర అణు రాజ్యాలకు పునర్ విజ్ఞప్తి చేశారు.

అణ్వాయుధాలు మరి ఇంతేమాత్రం వ్యాప్తి చెందినా తీవ్ర పరిణామాలు వాటిల్లగలవని ప్రధాని అన్నారు.

త్రివేంద్రం యి జనీరింగ్ కళాశాల రజతోత్సవ సందర్భంలో ఇక్కడకు 8 మైళ్ళ దూరానగల కుయతూర్‌లో యింజనీరింగ్ పరిశోధనా కేంద్రానికి పునాదిరాయివేస్తూ, మానవసంక్షేమానికి శాస్త్ర, సాంకేతికవిద్య తోడ్పడాలి అని ప్రధాని అన్నారు.

ఒకవేళ సైన్సు కేవలం అణ్వాయుధాల ఉత్పత్తికే ఉపయోగించబడితే దాని పని అంతటితోటే పరిసమాప్తం కాగలదనీ, అందువలన శాస్త్రజ్ఞులు, సాంకేతిక శాస్త్రజ్ఞులు అణ్వాయుధాల వ్యాప్తి నిరోధానికి పాటుపడాలని ప్రధాని ఉద్బోధించారు.

శ్రీ వి. బి. రాజు అభినందనసభ

హైద్రాబాద్, ఫిబ్రవరి 1

ప్రజలకు ఇతోధిక సౌకర్యాలకల్పన ద్వారా సేవావ్యవస్థగాను, ప్రభుత్వానికి లాభార్జనా వ్యవస్థగాను రోడ్డు రవాణా సంస్థను రూపొందించడంలో మాతృవాత్సల్యతుడు శ్రీ వి. బి. రాజు సామర్థ్యాన్ని గురించి రాష్ట్రముఖ్యమంత్రి, శ్రీ వి. బి. రాజుకు అభినందనలు తెలిపారు.

శ్రీ వి. బి. రాజు గౌరవార్థము బృందావన హోటల్ రూఫ్ గార్డెన్సులో ఎం. ఏ. రషీద్ ఎం. ఎల్. సి. ఈ అభినందన విందు ఏర్పాటు చేశారు.

ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పి. తిమ్మారెడ్డి ప్రసంగిస్తూ దీక్షతో కర్తవ్యనిష్ఠతో కృషిచేసే వ్యక్తిగా శ్రీ రాజు కొనియాడినవారన్నారు.

శ్రీ వి. బి. రాజు కృతజ్ఞతలు తెలుపుతూ ముఖ్యమంత్రి ఆదేశము మీదనే తాను ఆర్. టి. సి. అధ్యక్షతను స్వీకరించడానికి అంగీకరించానన్నారు.

ఆర్. ఎం. ఎస్. కళాకేంద్రం

సికింద్రాబాద్, ఫిబ్ర 1

శ్రీ పి. మల్లికార్జునరావు (ఆర్. ఎం. ఎస్. ఇన్‌స్పెక్టర్) సికింద్రాబాదు ఆర్.ఎం.ఎస్. ఆఫీసులో జనవరి 23 వ తేదీన రిపబ్లిక్ ఉత్సవ సందర్భములో ఉదయం పతాకవిష్కరణ గావించిరి.

కాంగ్రెస్ పార్టీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1

కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీ కామరాజ్ నేడు ఢిల్లీలో విలేకరులతో మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలోని యునైటెడ్ డెమోక్రాటిక్ ఫ్రంట్ కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీలో విలీనం కావడానికి కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్ అంగీకరించారు. అసెంబ్లీలో యు.డి.ఎఫ్. సభ్యులు 81 మంది వున్నారు. కౌన్సిల్‌లో ఒకరు, రాజ్యసభలో ఒకరు వున్నారు.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు విలేఖరులతో మాట్లాడుతూ, అసెంబ్లీలోని 81 మంది సభ్యుల్లోను 18 మందిని మాత్రమే ఇప్పుడు పూర్తి సభ్యులుగా పరిగణిస్తున్నామనీ, వీరు వచ్చేఅసెంబ్లీ సమావేశంలో కాంగ్రెస్ సభ్యులతోపాటు కూర్చొనగలరని అన్నారు. మిగిలిన 15 మందిని ఆసోసియేట్ సభ్యులుగా చేర్చుకొంటారు.

రాజ్యసభ, కౌన్సిల్ సభ్యులను పూర్తి సభ్యులుగా చేర్చుకొంటారు.

ప్రస్తుతం అసెంబ్లీలోని 801 మంది సభ్యులలోను 177 మంది కాంగ్రెస్ సభ్యులు. క్రొత్తగా 18 మంది చేరడముతో యీ పార్టీ సంఖ్య 1908 పెరుగుతుంది-

అవసరమైన వయోనిర్ధారణను అందచేశారా?

మీ పట్టాలో పేర్కొన్న వయసును నిరూపించేవరకు మీ పట్టాపై క్ల